TIMES OF VARTHA (02-09-2025)MAD_times of varha main (13-2).qxd 9/3/2025 6:54 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజులా దాసు

తెలంగాణ బుధవారం, 03 - సెప్టెంబర్ - 2025 సంపుటి : 16 సంచిక : 35 పేజీలు 08 వెల : 6/-


# కవిత దారేటు?

- తెలంగాణ నినాదాన్ని ఎగరేసిన నేతలు.. సొంత పార్టీ సిద్ధాంతాల సైడ్ లైన్
- స్వయంకృపరాధం.. తడబాటు నిర్ణయాలు
- జాతీయ పార్టీల వలలో చిక్కుకున్న కల్వకుంట్ల కవిత
- బతుకమ్మపై బహిష్కరణ వేటుతో వదిలించుకున్న బిఆర్ఎస్, కేసీఆర్ కుటుంబం
- దారం తెగిన పతంగిలా దశదిశరహిత భవిష్యత్తు కవిత రాజకీయ ప్రయాణం?
- అందనంత ఎత్తుకు ఎదిగిన బతకమ్మ పతంగి..
- అంతే వేగంగా మౌన పతనం అంచున కవిత?
- ఢిల్లీ లిక్కర్ కేసు.. తన పార్టీ నిర్లక్ష్యం?
- ఈడి, సిబిఐ, కేసులతో పరోక్షంగా బిజెపి వత్తిడి?.
- అంతర్గతంగా కాంగ్రెస్ రాజకీయ ఆహ్వానం??
- బిఆర్ఎస్‌లో విభేదాలు సృష్టించి రాజకీయంగా వాడుకోవాలన్న జాతీయ పార్టీల వ్యూహం
- ఈ విపత్కర రాజకీయ పరిస్థితులలో బతుకమ్మ కవిత భవిష్యత్తు దారెటో??
- ఉత్కంఠ బహితంగా ఎదురు చూస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రజలు!!

టైమ్స్ ఆఫ్ వార్త - ప్రత్యేక ప్రతినిధి ఖాజా భాయి

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం నుండి చిగురించిన కెసిఆర్ గారాల కూతురు కవిత, తెలంగాణ సెంటిమెంట్ పండుగైన బతుకమ్మ పండుగ దేశ విదేశాలలో రెక్కలు విప్పుకొని బతకమను ఆడించింది. కెసిఆర్ కుటుంబాన్ని, టిఆర్ఎస్ పార్టీ ప్రతిష్టను దిగజార్చేందుకు కల్వకుంట్ల కవితను ఢిల్లీ లిక్కర్ కేసులో జైలుకు పంపిన రోజుల్లో పార్టీ పట్టించుకోకపోవడం, ఆమె ఎదుర్కొన్న చిట్టపరమైన పోరాటం ఆమెలో స్వతంత్రమైన పట్టుదలను చూపించిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇటువంటి క్లిష్టమైన పరిస్థితులను తట్టుకొని తన

## బీఆర్ఎస్ నుంచి సస్పెన్షన్

శక్తివంతమైన రెక్కలతో తన దారిని తానే నిర్మించుకొని స్వతంత్ర రాజకీయ నాయకురాలిగా ఎదగాలన్న ఆలోచన తన సొంత పార్టీ సిద్ధాంతాలను సైడ్ లైన్ దాటుతూ పత్రికలకు లీకులు, ప్రకటనలు జారీ చేస్తూ, అహంకారపూరిత కుటుంబ సభ్యుల మద్దతును దూరం చేసుకుంటూ, తెలంగాణ రాష్ట్ర ప్రజల దృష్టిలో తాను కెసిఆర్ వారసురాలిగా, టిఆర్ఎస్ పార్టీలో తానొక ఆశా కిరణంగా భావించు కుంటూ అప్రజాస్వామిక రాజకీయ వ్యాఖ్యలతో బలమైన పార్టీని, కెసిఆర్ కుటుంబ సభ్యుల నీడ నుండి తనకు తాను స్వయం కృపరాధంతో దూరమై తన జ్వాల రాజకీయ భవిష్యత్తు పతంగి ధారాన్ని కొట్టుకొని ఎట్టకేలకు బహిష్కరణకు కల్వకుంట్ల కవిత గురైంది. కాలా అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలు నమ్మిన తెలంగాణ కల సహకారమైందే కానీ దాని కాపుల దారులుగా చెప్పుకున్న నేతలు మాత్రం అధికార దర్పం,ధనార్జన కోసం తప్పుడు రాజకీయ అడుగులు వేస్తూ, వారికి వారే రాజకీయ పతన మార్గాలను పెంచుకుంటూ జాతీయ పార్టీల వలలో చిక్కుకొని గాలిలో తెగిన పతంగుల లా కనిపిస్తున్నారు. కానీ ఆ పతంగులు అవకాశవాద ఊహల ఆకాశంలో తిరుగుతూ.. తిరుగుతూ చివరికి కూలిపోతారన్న విషయాన్ని మర్చిపోతున్నారు. ప్రస్తుతం బతుకమ్మ కవిత రాజకీయ భవిష్యత్తు తన కుటుంబం అనే చెట్టుపై కూర్చొని తన గొడ్డలితో తాను కూర్చున్న కొమ్మను తానే నరుకున్నట్లుగా, ఆమెలో కనిపించిన ద్వంద వైఖరియే కవితకు శత్రువుగా మార్చిందని రాజకీయ సెఫలాజిస్టులు భావిస్తున్నారు. కవిత ప్రకటనతో పార్టీలో గందరగోళ పరిస్థితులు నెలకొనక ముందే కెసిఆర్ టిఆర్ఎస్ పార్టీపై పట్టు సడల లేదని సందేశాన్ని ఇవ్వడానికి కఠినమైన రాజకీయ నిర్ణయాన్ని టిఆర్ఎస్ పార్టీ అగ్రనేత తీసుకోవడం జరిగిందని తెలంగాణ వాదులు భావిస్తున్నారు.

అంతేగాక బతుకమ్మకు అంతర్గతంగా భారతీయ జనతా పార్టీ, కాంగ్రెస్ పార్టీల నాయకులతో సంప్రదింపులు లేక సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం పార్టీకి ఉండటంతో భవిష్యత్తులో సంస్థగతంగా, పటిష్ట నిర్మాణం కలిగిన, బలమైన




బి.ఆర్.ఎస్ పార్టీకి పెద్దముప్పు తో పాటు గందరగోళ పరిస్థితులు దారి తీయవచ్చునని భావించి, అప్రమత్తమై ముందస్తుగా అరికట్టడానికి బహిష్కరణ వేటు నిర్ణయం తీసుకున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. అంతేకాకుండా స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణాన బి ఆర్ ఎస్ పార్టీలో ఐక్యత ఉన్నట్లు చాటడమే గాక అంతర్గత విభేదాలు పార్టీకి నష్టం కలిగించవచ్చు అన్న భావన నుండి, అధికార పక్షం పార్టీల నాయకులు సృష్టిస్తున్న దుష్ప్రచారం నుండి కవితను దూరంగా ఉంచడం భావ్యంగా భావించిన కేసీఆర్ స్థానిక సంస్థల ఎన్నికల ఏజెండాపై ఫోకస్ చేయడం కోసమే బహిష్కరణ వేటని పరిశీలకులు భావిస్తున్నారు. టిఆర్ఎస్ పార్టీ తమ రజోత్సవాలను జరుపుకోవాలని ఆలోచిస్తున్న తరుణాన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత రాష్ట్రవ్యాప్తంగా చర్చాంశనీయంగా మారిన విషయం తెలిసిందే. ఈ తరుణాన ప్రముఖ జాతీయ పార్టీ రాజ్యాంగ సంస్థలైన, ఈ డి, సిబిఐ వంటి సంస్థలతో ఒత్తిడి పెంచి సైలెంట్ గా చేయడానికి కృషి చేసినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

మిగతా 8లో..

# తుమ్మిడిహట్టి వద్దే ప్రాణహిత-చేవెళ్ల

**ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధన మేరకు చేవేళ్ళ ప్రాణహిత ప్రాజెక్టును తుమ్మడిహెట్టి వద్దే నిర్మిస్తామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రకటించారు. కాళేశ్వరం ప్రాజెక్టు వివాదం నేపథ్యంలో ముఖ్యమంత్రి చేసిన ప్రకటన ప్రాధాన్యత సంతరించుకుంది. వ్యవసాయం దండగ కాదు పండగ చేయాలని, రైతును రాజు చేయాలని వైఎస్ కన్న కలలను తాము సాకారం చేస్తామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అన్నారు. ప్రాణహిత చేవేళ్ళను పూర్తి చేస్తామని, రంగారెడ్డి జిల్లాకు నీరు అందిస్తామని, ఎస్ఎల్‌బిసి టన్నెల్‌ను పూర్తి చేసి రంగారెడ్డి జిల్లాకు, నల్లగొండలో ఫ్లోరైడ్‌తో బాధ పడుతున్న వారిని ఆదుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. మంగళవారం జూబ్లీహిల్స్‌లోని దస్ పల్లా హోటల్‌లో వైఎస్ ప్రాణ మిత్రుడైన కెవిపి రాంచందర్ రావు ఏర్పాటు చేసిన వైఎస్సార్ మెమోరియల్ అవార్డ్ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సేంద్రీయ ఎరువులను ప్రోత్సహిస్తున్న సుభాష్ పాలేకర్, డాక్టర్ సి.నాగేశ్వరరావు, సి.పద్మకు వైఎస్ఆర్ మెమోరియల్ అవార్డును అందించారు. సుభాష్ పాలేకర్‌కు కెవిపి తన మనవళ్ళ చేతుల మీదుగా రూ.25 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగిస్తూ కొంత మంది తన వద్దకు వచ్చి మీకు



కేవీపీ రామచంద్రరావును అవుతానని తనతో అంటారని, కానీ ఈ తరానికి ఒకే వైఎస్ఆర్, ఒకే కేవీపీ ఉంటారని వాళ్లతో తాను చెప్తుంటానని సీఎం రేవంత్ తెలిపారు. జీవితాంతం ఒక మిత్రుడికి తోడుగా ఉండి అన్నీ చేసిపెట్టడం గొప్ప విషయమన్న సీఎం కేవీపీ కావడం అంత తేలికైన విషయం కాదన్నారు. ఎవరూ అలా ట్రై చేయొద్దని, కొంచెం పక్కకు జరిగితే ఆ సీట్లో కూర్చోవడానికే ప్రయత్నించేవాళ్లు ఎక్కువ ఉన్నారని చమత్కరించారు. ఇవాళ ఉచిత విద్యుత్‌ను ఎవరు ఇచ్చినా వైఎస్ఆర్‌నే గుర్తుకు తెచ్చుకుంటారని,

మిగతా 8లో..



# నచ్చజెప్పినా వినలేదు

- ఆమెతోనే కేసీఆర్‌కు మచ్చ.. పార్టీ పెట్టిన వారెవరూ బాగుపడలేదు
- కేసీఆర్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం
- కవిత సస్పెన్షన్‌పై బీఆర్ఎస్ మహిళా నేతలు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, కేసీఆర్ కూతురు కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేయడాన్ని స్వాగతిస్తున్నట్టు బీఆర్ఎస్ మహిళా నేతలు పలువురు స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, మాజీ ఎంపీ మాలోత్ కవిత మాట్లాడారు. కవితకు నచ్చజెప్పినా ఆమె వినిపించుకోలేదనీ, కవితతోనే కేసీఆర్‌కు మచ్చ వచ్చిందనీ, కేసీఆర్ కూతురుగా ఆమెకు ఎక్కడికెళ్లినా లభించిన గౌరవాన్ని ఆమె నిలబెట్టుకోలేదని తెలిపారు. బీఆర్ఎస్ నుంచి బయటికెళ్లి పార్టీ పెట్టిన ఎవరూ బాగుపడలేదని తెలిపారు. కవితను సస్పెండ్ చేస్తూ కేసీఆర్ తీసుకున్న నిర్ణయాన్ని వారు స్వాగతించారు. సత్యవతి రాథోఢ్ మాట్లాడుతూ కవిత బీఆర్ఎస్ శ్రేణులను తన మాటలతో బాధకు గురి చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. పేగుబంధం కన్నా కోట్లాది ప్రజలే ముఖ్యమని కేసీఆర్ నిరూపించారని తెలిపారు. పార్టీ తర్వాతే ఎవరైనా అని కేసీఆర్ సందేశమిచ్చారన్నారు. హరీశ్ రావు, కేటీఆర్‌లు కేసీఆర్‌కు కుడి, ఎడమ భుజాలుగా ఉన్నారన్నారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రిగా రావాలని ప్రజలు కోరుకుంటున్న సమయంలో కవిత పార్టీని ఇబ్బంది పెట్టారన్నారు. మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మాట్లాడుతూ ప్రజలు ఆమోదించేలా కవిత వ్యవహారం లేదని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఎంత ఆగ్రహం ఉందో కవితకు తెలుసా? అని ప్రశ్నించారు. కవిత భుజం మీద తుపాకీ పెట్టి ఎవరో కాలుస్తున్నారని అనుమానం వ్యక్తం చేశారు. మాజీ ఎంపీ మాలోత్ కవిత కుటుంబం కన్నా పార్టీయే ముఖ్యమని కేసీఆర్ మరోసారి నిరూపించారని తెలిపారు. ఈ సమావేశంలో టీజీపీఎస్సీ మాజీ సభ్యురాలు సుమిత్ర, కార్పొరేషన్ మాజీ చైర్మెన్ రజని సాయిచంద్, బీఆర్ఎస్ నేతలు సుశీలా రెడ్డి, సత్యవతి, చారులత, నిరోషా తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో ఉద్యోగులకు హెల్త్‌కార్డులు

**8న విధివిధానాలు ఖరారు**

**ఉద్యోగుల జెఎసి నేతలతో జరిగిన భేటీలో కేబినెట్ సబ్ కమిటీ హామీ**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఉద్యోగుల హెల్త్ కా ర్డు లు త్వరలో మంజూరు అవుతాయని , ఉద్యోగుల ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం ప్ర భుత్వం చర్చలు జరిగినట్లు తెలంగాణ ఎంప్లాయిస్ జా యింట్ యాక్షన్ కమిటీ ఛైర్మన్ మారం జగదీశ్వర్, జనరల్ సెక్రటరీ ఏలూరి శ్రీనివాసరావులు తెలిపారు. ఉద్యోగుల ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యల పరిష్కారం కో సం రాష్ట్ర ప్రభుత్వ ఆహ్వానం మేరకు మంగళవారం స చివాలయంలో రాష్ట్ర కాబినెట్ సబ్ కమిటి , అధికారుల కమిటితో తెలంగాణ ఎంప్లాయీస్ టీచర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశం జరిగింది. పెండింగ్ సమస్యల పరిష్కారం లో భాగంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క , ఐటీ, పరిశ్రమల శాఖల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర ప్ర భుత్వ ప్రధాన కార్యదర్శి - రామ కృష్ణారావు ఆధ్వర్యంలోని నవీన్ మిట్టల్, సందీప్ కుమార్ సుల్తానియా, బి. ఎం.డి. ఏక్కా, లోకేష్ కుమార్, క్రిస్టినా చోంగ్తు,

మిగతా 8లో..

# రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

సిఎం రేవంత్ రెడ్డికి హైకోర్టులో భారీ ఊరట లభించింది. నాలుగేళ్ల క్రితం నమోదైన ఒక కేసులో వ్యక్తిగతంగా కోర్టుకు హాజరుకావాల్సిన అవసరం లేదని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ మేరకు ఆయనకు మినహాయింపు ఇస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసి ంది. వివరాల్లోకి వెళితే, 2021లో ఏఐసిసి ఇచ్చిన పిలుపు మేరకు అప్పటి పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు రాజ్‌భవన్ ముట్టడి కార్యక్రమం చేపట్టాయి. ఈ ఘటనపై సైఫాబాద్ పోలీసులు రేవంత్ రెడ్డితో పాటు పలువురిపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి ఈ కేసు నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణ దశలో ఉంది. ప్రస్తుతం ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి, తనపై నమో దైన ఈ కేసును పూర్తిగా కొట్టివేయాలని కోరుతూ ఇటీవల హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయ స్థానం, కింది కోర్టులో విచారణకు వ్యక్తిగతంగా హాజరు కావడం నుంచి ఆయనకు మినహాయింపు ఇచ్చింది. ఈ వ్యవహారంపై కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాగేశ్వరరావును హైకోర్టు ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను అక్టోబర్ 7వ తేదీకి వాయిదా వేసింది.

since: 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com

జనరల్ న్యూస్
GENERAL NEWS

బుధవారం,
03-09-2025



## చలో ప్రజా భవన్‌ను విజయవంతం చేయండి



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ కాంగ్రెస్ ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు ఇచ్చిన హామీల ప్రకారం కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచే జీఓ లను వెంటనే గెజిట్ చేయాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 12న నిర్వహించ తలపెట్టిన చలో ప్రజాభవన్ కు సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న అన్ని విభాగాల కాంట్రాక్టు కార్మికులు పెద్ద సంఖ్యలో కదిలి ప్రజాభవన్ కు తరలి రావాలని కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. జిల్లాలోని సింగరేణి శ్రీరాంపూర్ ఏరియాలోని శ్రీరాంపూర్ ఓసీపీలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమక్షంలో జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం చలో ప్రజాభవన్ కార్యక్రమ కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని, కార్మికుల వేతనాలు పెంచాలని, పెండింగ్ ఒప్పందాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నెల రోజుల్లో కనీస వేతనాల జీఓ లను గెజిట్ చేసి, కాంట్రాక్టు కార్మికుల వేతనాలను పెంచుతామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి సంవత్సరన్నర కాలం గడిచిపోయిన కనీస వేతనాల జీఓ లను మాత్రం మోక్షం లభించలేదని ఆరోపించారు. కనీస వేతనాల జీఓ లు గెజిట్ కాకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా 73 షెడ్యూల్ పరిశ్రమలలో పనిచేస్తున్న కోటి 20 లక్షల మంది కాంట్రాక్టు కార్మికుల వేతనాల పెరుగుదల లేక కార్మికులు వారి కుటుంబాలను పోషించుకోలేక సతమతమవుతున్నారు. ప్రభుత్వ పాలకులు మాత్రం వారి జీతాలను, అలవెన్సులను పెంచుకుంటూ కార్మికుల జీవితాలను వెక్కిరిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జెఏసి నాయకులు, ఎస్సీకేఎస్ (సిఐటియు) శ్రీరాంపూర్ బ్రాంచి కార్యదర్శి గట్టు మహేందర్, బెల్ట్ క్లీనింగ్, రోడ్డు క్లీనింగ్, కన్వేయన్స్ డ్రైవర్లు, కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

## కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

**టైమ్స్ ఆఫ్ వార్త - గట్టుప్పల్ రిపోర్టర్ గజం శ్రవణ్ నేత**



గట్టుప్పల్ తహసీల్దార్ కార్యాలయంలో 31 మందికి కల్యాణలక్ష్మి చెక్కులు మంగళవారం పంపిణీ చేశారు. తహసీల్దార్ రాములు చెక్కులను అందజేస్తూ, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సుకన్య, మాజీ సర్పంచులు నామని జగన్నాథం, కంచుకట్ల సంపత్, రావుల రమేష్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నామని బుచ్చయ్య, సామల యాదయ్య, గిరి శంకర్, జాజుల యాదయ్య, పగిల్లా శంకర్, మహమ్మద్ అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు..

### రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, గనులు భూగర్భ శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**



అర్హులైన నిరుపేదలకు రెండు పడక గదుల ఇండ్లను అందించడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, గనులు భూగర్భ శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. మంగళవారం జిల్లాలోని మందమర్రి మండలం రామకృష్ణాపూర్ ప్రాంతంలో గల ఆఫీసర్స్ క్లబ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య, అధికారులతో కలిసి హాజరై, లబ్ధిదారులకు రెండు పడక గదుల ఇండ్ల పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ, అర్హులైన నిరుపేదలకు రెండు పడక గదుల ఇండ్ల పట్టాలు అందజేయడం జరిగిందని తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. గత 10 సంవత్సరాలుగా అర్హులకు అందని రేషన్ కార్డులను ప్రభుత్వం అందించిందని, 500 రూపాయలకు రాయితీ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, చౌక ధరల దుకాణాల ద్వారా రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా రైతు భరోసా పథకంలో 20వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేసి పంట సాగుకు ముందే పెట్టుబడి సాయం అందించడం జరిగిందని తెలిపారు. వ్యవసాయ సాగుకు అవసరమైన యూరియా జిల్లాలో అందుబాటులో ఉందని, సాగు దశకు అనుగుణంగా రైతులకు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఫర్టిలైజర్ డీలర్లు రైతులకు కార్యచరణ ప్రకారం యూరియా, ఇతర ఎరువులను అందించాలని, రైతులకు విక్రయించిన వాటికి సంబంధించి రసీదులు జారి చేయడంతో పాటు రికార్డులు సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో ఇటీవల అక్రమ రవాణా జరుగుతున్న వాహనాన్ని పట్టుకొని కేసులు నమోదు చేయడం జరిగిందని, ఫర్టిలైజర్ డీలర్లు నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రైతులు, సాగు చేస్తున్న భూమి వివరాలు, ఆధార్ అనుసంధానం ప్రకారం అధిక మొత్తంలో యూరియా, ఇతర ఎరువుల కొనుగోలు చేసినట్లయితే వివరాలపై ప్రత్యేక నిఘా ఉంచడం జరిగిందని తెలిపారు. రెండు పడక గదల ఇండ్లను అర్హులకు మాత్రమే అందిస్తామని, ఉద్యోగులు, ఇండ్లు కలిగిన వారు, అనర్హులకు కేటాయించడం జరుగదని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు రాని అర్హులైన వారు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిబంధనల ప్రకారం 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో మాత్రమే ఇల్లు నిర్మించుకోవాలని, బిల్లులు మంజూరు చేసేందుకు సులభతరం అవుతుందని తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 3 వేల ఇందిరమ్మ ఇండ్లకు 1 లక్ష రూపాయల అందించడం జరిగిందని తెలిపారు. అనంతరం 230 మంది లబ్ధిదారులకు రెండు పడక గదుల ఇండ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా భీమారం మండల కేంద్రానికి చెందిన తగరపు కావ్య కు మంజూరు చేసిన రూ.10 లక్షల విలువ గల సంచార చేపల విక్రయ వాహనం ప్రారంభించారు. ఇందులో రూ.6 లక్షలు ప్రభుత్వం రాయితీ అందించగా జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో రూ.4 లక్షల స్వయం సహాయక సంఘాల రుణ సదుపాయం కల్పి చడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఛీ.ఛీ. 400 మంది విద్యార్థినీలకు 4 బాత్రూములే

### తుంగతుర్తి తహసీల్దార్ దయానందం తనిఖీ

**టైమ్స్ ఆఫ్ వార్త -సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)**



తుంగతుర్తి మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో శానిటరీ సౌకర్యాలు దారుణంగా ఉన్నాయి. మొత్తం 650 బాత్రూంలలో కేవలం 4 మాత్రమే పనిచేయడంతో 400 మందికిపైగా విద్యార్థినీలు తీవ్ర అవస్థలు పడుతున్నాయి. ఈ విషయం పత్రికల ద్వారా తెలిసిన తహసీల్దార్ దయానందం మంగళవారం పాఠశాలను పరిశీలించారు. 603 మంది విద్యార్థినీలు అడ్మిషన్ తీసుకోగా, 416 మంది హాజరయ్యారు. వంటగది, స్టోర్‌రూమ్‌ను పరిశీలించి, మెనూ ప్రకారం తాజా కూరగాయలతో భోజనం అందించాలని సూచించారు. తహసీల్దార్ ప్రిన్సిపాల్ అరుణశ్రీకి బాత్రూంలను వెంటనే శుభ్రం చేయించి తాత్కాలికంగా వినియోగంలోకి తేవాలని ఆదేశించారు. శానిటరీ వ్యవస్థ సరిగా లేక కొంతమంది విద్యార్థులు టీసీలు తీసుకుని వెళ్తున్నారని తెలిపారు. ఉపాధ్యాయులు ప్రార్థన సమయానికి తప్పనిసరిగా హాజరు కావాలని, లేనిపక్షంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు. గిరిజన గురుకుల పాఠశాలకు తక్షణమే ప్రత్యేక నిధులు కేటాయించి మరమ్మత్తులు చేపట్టాలని తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు, రాజకీయ నాయకులు జిల్లా కలెక్టర్‌ను కోరుతున్నారు.

## వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

- 10న సూర్యాపేట జిల్లాలో నిరవధిక సమ్మె ప్రారంభం
- రాష్ట్రవ్యాప్తంగా కొనసాగిస్తాం
- యూనియన్లకు అతీతంగా జర్నలిస్టులు పాల్గొనాలి
- టీఎస్ జేప వ్యవస్థాపక అధ్యక్షుడు- - కందుకూరి యాదగిరి



**టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)**

రాష్ట్రంలో ఉన్న వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని కోరుతూ ఈనెల 10వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాలలో నిర్వహించబోయే జర్నలిస్టుల నిరవధిక సమ్మెను యూనియన్లకు అతీతంగా ప్రతి జర్నలిస్టు పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కందు కూరి యాదగిరి మంగళవారం ఒక ప్రత్యేక ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు.గత ప్రభుత్వాల హయాంలో ఏ విధంగానైనా ఇంటి స్థలాలు లేదా ఆయా ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాల ద్వారా ఇండ్లు పొందిన జర్నలిస్టులను మినహాయించి ఎన్నో సంవత్సరాలుగా జర్నలిజం లో కొనసాగుతూ ఇంటి స్థలం లేదా ఇల్లు పొందుకోనని వారు తమ అసోసియేషన్ తరపున చేపట్టబోయే నిరవధిక సమ్మెలో పాల్గొనవచ్చునని యాదగిరి పిలుపునిచ్చారు.అదేవిధంగా జర్నలిస్టులం దరికీ తమలాగే న్యాయం జరగాలని కోరుకుంటూ గతంలో స్థలం ఇల్లు పొందుకున్న జర్నలిస్టులు సైతం ఈ సమ్మెలో పాల్గొనాలని ప్రత్యేకంగా ఆహ్వానించారు. జర్నలిస్టుల సంక్షేమం కోసమే తమ అసోసియేషన్ ఏర్పాటు చేయబడిందని,స్వలాభం కోసం స్వార్థం కోసం జర్నలిస్టులను ఉపయోగించుకోవడానికి కాదు అని యాదగిరి స్పష్టం చేశారు.వారసత్వ నివాస గృహాలు తప్పిస్తే ఎలాంటి వేతనాలు లేకుండా ప్రభుత్వానికి ప్రజలకు ఎన్నో సంవత్సరాలుగా ఉచితంగా సేవ చేస్తున్న జర్నలిజం వృత్తి ప్రకారంగా ఇంటి స్థలం లేదా ఇల్లు పొందుకోనని వారు ఇప్పటికీ వేల సంఖ్యలో ఉంటారని గుర్తు చేశారు. అంతేకాకుండా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఇంకా వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఎలాంటి ఆంక్షలు లేకుండా అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలి, జర్నలిస్టుల పిల్లలకు పాఠశాలల్లోనూ కళాశాలలోనూ ఉచిత విద్య అందించాలి,పలు సమస్యల గురించి ఐక్యమత్యంతో ఉండి ఉద్యమించి తమ హక్కులు సాధించుకునేందుకు జర్నలిస్టులు కదలి రావాలని కోరారు.

## వినాయక నిమజ్జనానికి జిల్లా యంత్రాంగం సర్వసిద్ధం

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్

### గణేష్ నిమజ్జనానికి 1500 మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్తు.

### జిల్లా ఎస్పీ నరసింహ...

**టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)**



జిల్లాలో ఈనెల 5,6 తారీఖులలో జరిగే గణేష్ నిమజ్జనానికి పటిష్టమైన ఏర్పాట్లు చేసి సిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవర్ అన్నారు. మంగళవారం సూర్యాపేటలో గణేష్ నిమజ్జనం చేయు సద్దుల చెరువును పరిశీలించి ఏర్పాట్లను పర్యవేక్షించారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సూర్యాపేట పరిధిలో నిమజ్జనం సంబంధించి ఆర్డిఓ, డిఎస్పి, మున్సిపల్ కమిషనర్ అన్ని శాఖల వారితో సమన్వయం చేసుకుంటూ ఏర్పాట్లు చేయించాలని. అలాగే మండల వ్యాప్తంగా, మున్సిపాలిటీ పరిధిలో గల కోదాడ, హుజూర్నగర్ తిరుమలగిరి లో ఎక్కువ విగ్రహాలు వస్తే ప్రణాళికలు సిద్ధం చేసుకుని రెవెన్యూ, పోలీస్, ట్రాఫిక్ , సెక్యూరిటీ పరంగా ఇబ్బందులు రాకుండా గ్రహాలు ఒకదాని వెనుక ఒకటి వరుస క్రమంలో వచ్చి వచ్చి నిమజ్జనం చేయించాలని, ఫిషరీస్, ఫైర్, ఇరిగేషన్ శాఖలవారు గజ ఈతగాళ్లను ఏర్పాటుచేసి నిమజ్జనం జరిగే రెండు రోజులు 24 గంటల పాటు అందుబాటులో ఉంచాలని, డిఎం అండ్ హెచ్ ఓ , జి జి హెచ్ సూపరిటెంట్ వారి టీం తో టౌన్, మండలాలలో హెల్త్ క్యాంప్స్ మరియు అంబులెన్సు ఏర్పాటు చేయాలని. నిమజ్జనం చేయు ప్రదేశంలో క్రేన్స్ లొకేషన్, అప్లోడ్ పాయింట్, పూజా సామాగ్రి కలెక్షన్ పాయింట్ ప్రణాళిక బద్ధంగా ఏర్పాటు చేయాలని, రూరల్ పరిధిలో, టౌన్ పరిధిలో నిమజ్జనం జరిగే ప్రదేశాలలో పెద్ద విగ్రహాలు నిమజ్జనం జరిగే ప్రదేశంలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా వ్యాప్తంగా ఎక్కడైతే నిమజ్జనానికి ఏర్పాట్లు చేశారో అక్కడ మాత్రమే నిమజ్జనం చేయాలని, వేరే చోట చేస్తే భద్రతపరంగా ఇబ్బందులు ఎదురవుతాయని విగ్రహాలు సద్దుల చెరువు చేరుకోవడానికి రోడ్డు మ్యాప్ కూడా సిద్ధం చేశామని రూట్ మ్యాప్ ద్వారానే విగ్రహాల నిమజ్జనానికి రావాలని నిమజ్జనం తర్వాత ట్రాఫిక్ కు ఇబ్బంది కలగకుండా మరల వేరే దారిలో వెళ్లాలని కలెక్టర్ అన్నారు. జిల్లా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 3200 విగ్రహాలు ఉన్నాయని, వీటిని నిమజ్జనం చేయుటకు గాను 1500 మంది పోలీసులను బందోబస్తు కొరకు వినియోగిస్తున్నామని , ప్రజలకు మహిళలకు, వృద్ధులకు, పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, విగ్రహాలను త్రాగునీటికి ఉపయోగించే పాలేరు రిజర్వాయర్లో, సాగర్ కెనాల్ లో నిమజ్జనం చేయరాదని, ఎక్కడైతే నిమజ్జనానికి ఏర్పాటు చేసామో అక్కడ మాత్రమే నిమజ్జనం చేయాలని వేరే ప్రదేశంలో, మూసి రిజర్వాయర్ లో కూడా నిమజ్జనం చేయరాదని ఆలా చేస్తే భద్రత పరంగా ఇబ్బందులు ఎదురవుతాయని, నిమజ్జనం జరిగే 5,6 తారీఖులలో ఉదయం తొందరగా విగ్రహాలను నిమజ్జనానికి తీసుకొని వచ్చి సూర్యుడు అస్తమించే లోపు నిమజ్జనం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వేణుమాధవ్, మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి, డిఎస్పి ప్రసన్నకుమార్, మత్స్య ఇరిగేషన్, ఫైర్ శాఖల అధికారులు, సూర్యాపేట ఎమ్మార్వో తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్స్ కు కనీస వేతనం రూ.20వేలు ఇవ్వాలి

### ఆశా యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వెంపటి గురూజీ..

**టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)**



ఆశా వర్కర్స్ కు కనీస వేతనం రూ.20వేలు ఇవ్వాలని బిఆర్‌టియు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు,ఆశా యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వెంపటి గురూజీ అన్నారు.మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రం అంబేద్కర్ నగర్, గిరినగర్ అర్బన్ హాస్పిటల్ ముందు ఆశా వర్కర్స్ ఆందోళన చేశారు కనీస వేతనం 20 వేల రూపాయలు పెంచాలని ధర్నా చేసి వైద్యాధికారికి ఆశా వర్కర్లు మెమోరాండం అందజేశారు.అనంతరం బి ర్ టి యు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఆశా యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వెంపటి గురూజీ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వస్తే ఆశ వర్కర్స్ కు 18వేల రూపాయలు వేతనం ఇస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఉద్యోగ భద్రత కల్పించి అధికారుల వేధింపులు ఆపాలని ఏపి ప్రభుత్వం ఇచ్చిన ప్రకారం ఆరోగ్య బీమా,ప్రమాద భీమా,ఇన్సూరెన్స్ సౌకర్యం 50 లక్షలు ఇవ్వాలని, ఆశా చనిపోతే మట్టి ఖర్చులకు ముప్పై వేలు ఇవ్వాలని, రిటైర్ మెంట్ బెనిఫిట్స్ అయిదు లక్షలు ఇవ్వాలని, అర్హులైన ఆశాలకు వెయిటేజీ ఇచ్చి ఏఎన్ఎం పోస్టుల్లో భర్తీ చేయాలని, ఆశా వర్కర్స్ కు 6 నెలల వరకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలని, ఫిక్సడ్ వేతనం నిర్ణయి%శీ%చాలని ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆశా యూనియన్ సూర్యాపేట పట్టణ అధ్యక్షురాలు జి. సక్కుబాయి,నాగలక్ష్మి, వెంకటరమణ,ఉమ, విజయలక్ష్మి, రెహానా, పర్విన్, మరియమ్మ, బైనాబాయి, నవ్య,వసంత, కవిత, బుజ్జి నాగ పూర్ణిమ, ఉమా నాగమణి, సైదమ్మ,రజిత,సునీత శైలజ, పారిజాత,భవాని తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**



రాష్ట్రంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధం కావాలని రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా(అథవాలే) రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగపిండి రమేష్ పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో పార్టీ జిల్లా నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులను నియమిస్తూ, వారికి నియామక పత్రాలు అందజేశారు. అనంతరం తుంగపిండి రమేష్ మాట్లాడుతూ, పార్టీ జిల్లా అధ్యక్షుడిగా పట్టణంలోని యాపల్ ప్రాంతానికి చెందిన ఎండి రహమత్ ఖాన్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా కాసీపేట మండలం కోమటిచేను గ్రామానికి చెందిన దర్శనాల వెంకటస్వామి లను నియమించడం జరిగిందన్నారు. జిల్లా నాయకత్వం స్థానిక సమస్యలపై పోరాడుతూ, ప్రజల పక్షాన ఉండాలని సూచించారు. జిల్లాలోని ప్రతి మండలం, గ్రామాల్లో కమిటీలు వేసి, స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి సిద్ధం కావాలని సూచించారు. స్థానిక సమస్యల పరిష్కారానికి అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. అనంతరం నూతనంగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా పదవి బాధ్యతలు చేపట్టిన రహమత్ ఖాన్, వెంకటస్వామి లు మాట్లాడుతూ, తమపై నమ్మకంతో పదవి బాధ్యతలు అప్పగించిన పార్టీ రాష్ట్ర కమిటీకి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగపిండి రమేష్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. జిల్లాలో శక్తివంచన లేకుండా పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చంద్రగిరి చక్రపాణి, దుర్గం సతీష్, కన్నూరి కృష్ణ, రాధారపు శంకర్, భారతపు తిరుపతి, ఎండి యాకుబ్, లక్కాకుల శ్రీనివాస్, పులిపాక శ్రీనివాస్, మామిడిపల్లి ప్రకాష్ లు పాల్గొన్నారు.



since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# సమన్వయంతో లక్ష్యాలు సాధించాలి

**రోజుకు 1.8 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి,**

**2.10 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరగాలి**

**అన్ని ఏరియాల్లోనూ పొదుపు చర్యలు పాటించాలి**

**ఏరియా జిఎం లకు**

**సింగరేణి సీఎండీ బలరామ్ స్పష్టీకరణ**

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
బొగ్గు రంగంలో పోటీని ఎదుర్కోవడానికి వీలుగా ప్రతీ ఒక్క ఉద్యోగి తమ వంతు బాధ్యతగా బొగ్గు నాణ్యత పెంపుదలకు, ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడానికి కృషి చేయాలని సింగరేణి సిఎండి ఎన్ బలరామ్ స్పష్టం చేశారు. మంగళవారం సింగరేణి భవన్ నుంచి సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల జీఎం లతో నిర్వహించిన బొగ్గు ఉత్పత్తి, నూతన ప్రాజెక్టుల పురోగతిపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడాతూ, ముఖ్యంగా అన్ని ఏరియాల్లోనూ అనవసర దుబారాను నివారించి, పొదుపు పాటించేలా ఏరియాల యాజమాన్యాలు చర్యలు తీసుకోవాలన్నారు. నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించడంలో అన్ని విభాగాలు, అధికారులు పూర్తి సమన్వయంతో పనిచేయాలని, ఇందులో అలసత్వాన్ని ప్రదర్శిస్తే సహించేది లేదని తెలిపారు. ఈ ఏడాది కురుస్తున్న భారీ వర్షాల వల్ల ఉత్పత్తికి విఘాతం కలిగిందని, జరిగిన నష్టాన్ని పూడ్చుకొని, ప్రస్తుత లక్ష్యాలను సాధించడానికి ఇకపై రోజుకు 1.8 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, 2.10 లక్షల బొగ్గు రవాణా సాధించాలని లక్ష్యాన్ని నిర్దేశించారు. రోజుకు 12.5 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలన్నారు. వర్షా కాలం ఓపెన్ కాస్టు గనులలో ఉత్పత్తిపై ప్రభావం చూపుతున్న నేపథ్యంలో భూగర్భ గనుల్లో ఉత్పత్తిని పెంచేందుకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. యంత్రాల వినియోగాన్ని పెంచాలని, ప్రతీ ఒక్క ఉద్యోగికి కేటాయించిన 8 గంటల షిఫ్ట్ సమయాన్ని కంపెనీ ఉత్పాదకతకు వినియోగించేలా చూడాలని సూచించారు. కొత్త ప్రాజెక్టుల పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఈ ఏడాది ప్రారంభించదలచుకున్న



మూడు గనుల వల్ల 10 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యం పెరుగుతుందని, అదేవిధంగా వచ్చే ఏడాది ప్రారంభించాలనుకుంటున్న గనుల వల్ల మరో 10 మిలియన్ టన్నుల ఉత్పత్తిని పెంచుకోవడానికి అవకాశం ఉంటుందని వివరించారు. ఈ అంశాలను దృష్టిలో ఉంచుకుని వీటి అనుమతుల పురోగతిపై రోజు వారీగా సమీక్ష నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్లు ఎల్వి సూర్య నారాయణ, కె వెంకటేశ్వర్లు, గౌతమ్ పొట్రు, ఎం తిరుమలరావు, ఈడీ కోల్ మూవ్మెంట్ బి వెంకన్న, కోఆర్డినేషన్, మార్కెటింగ్ జిఎం టి శ్రీనివాస్, జిఎం సీపీపీ ఎ మనోహర్ కార్పోరేట్ జిఎం లు, అన్ని ఏరియాల జిఎం లు పాల్గొన్నారు.

## ఐ.డి.ఓ.సీలో వినాయకునికి ప్రత్యేక పూజలు



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్**
వినాయక చవితి వేడుకల్లో భాగంగా నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ ప్రాంగణం (కలెక్టరేట్) లో ప్రతిష్టించిన వినాయకుడికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. వేద బ్రాహ్మణులచే సాంప్రదాయబద్ధంగా కుంకుమ పూజ నిర్వహించి ప్రసాద వితరణ గావించారు. రోజువారీగా వివిధ శాఖల ఆధ్వర్యంలో వినాయకుడికి భక్తి శ్రద్ధలతో పూజలు జరిపిస్తున్నారు. మంగళవారం నాటి పూజలో అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీల్లో ఆదర్శ పాఠశాల విద్యార్థుల ప్రతిభ



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**
పట్టణంలోని సింగరేణి కమ్యూనిటీ హాల్లో డ్రంకెన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి కుంగ్ ఫూ కరాటే పోటీల్లో పట్టణంలోని ప్రభుత్వ ఆదర్శ (మోడల్)పాఠశాల విద్యార్థులు పాల్గొని, పలు పథకాలు సాధించారని పాఠశాల ప్రిన్సిపల్ సారా తస్నీమ్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో సబ్ జూనియర్ కటాస్ విభాగంలో పాఠశాలకు చెందిన ఆరవ తరగతి విద్యార్థినీలు అబిజ్ఞ వెండి పతాకం సాధించగా, అనన్య కాంస్య పతాకాలు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా పథకాలు సాధించిన విద్యార్థులను, కోచ్ శ్రీనివాస్ లను పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

## పంట నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందిస్తాం

**మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి**

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
ఇటీవల ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాల కారణంగా జిల్లాలో పంట నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, గనులు భూగర్భ శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. మంగళవారం జిల్లాలోని చెన్నూరు మండలం సుందర శాల గ్రామంలో కాళేశ్వరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ వలన నష్టపోయిన పంట పొలాలను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డిసిపి ఏ భాస్కర్, జిల్లా అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వివేక్ మాట్లాడుతూ, భారీ వర్షాలు, వరదల కారణంగా పంట నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ కారణంగా గత 5 సంవత్సరాల నుండి రైతులు పంట నష్టపోతున్నారని, గత సంవత్సరం కూడా పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించడం జరిగిందని తెలిపారు. చెన్నూరు ప్రాంతంలో ప్రాజెక్టు లేని సమయంలో కూడా రైతులు సాధారణం కంటే 70 శాతం అధికంగా పంట దిగుబడి సాధించారని, ఇలాంటి సందర్భంలో ఈ సంవత్సరం పంట నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం చేసే విధంగా నష్టపరిహారం అందిస్తామని తెలిపారు. సుమారు 200 ఎకరాల మేర పంట నష్టం జరిగినట్లు రైతులు రాష్ట్ర మంత్రి దృష్టికి తీసుకురాగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారుల సమన్వయంతో స్పష్టమైన నివేదికలు రూపొందించి, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిహారం మంజూరు అయ్యే విధంగా కృషి చేస్తామని తెలిపారు. దుగ్నేపల్లి గ్రామపంచాయతీలోని పెద్దగూడెం, నారాయణపూర్ గ్రామాలలో పర్యటించి ప్రజలకు అందుతున్న ప్రభుత్వ పథకాలు, సౌకర్యాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమం



కోసం అహర్నిశలు కృషి చేస్తూ అభివృద్ధి, సంక్షేమ పథకాలను మారుమూల గ్రామాల వరకు అమలు చేస్తుందని తెలిపారు. గ్రామంలో నీటి అవసరాలను తీర్చేందుకు బోర్ వెల్ లు, ఇతర సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు ప్రజల ఆరోగ్యం దృష్ట్యా పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అనంతరం కోటపల్లి మండలం అన్నారం గ్రామంలో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా అధికార యంత్రాంగం ప్రజలకు అందుబాటులో ఉంటూ అత్యవసర సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. అంతకు ముందు చెన్నూరు పట్టణంలోని శాసనసభ్యుల క్యాంపు కార్యాలయంలో కొలువుదీరిన గణనాథుడికి రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా, సంతోషంగా ఉండాలని కోరుతూ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్టుపై సిబిఐ విచారణ అభినందనీయం



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
గత బిఆర్ఎస్ పాలనలో అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం అయ్యాయని, ప్రజలు కట్టిన పన్నులతో దుబారా చేసిన కేసిఆర్, కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ ఘోష్ కమిషన్ ను తప్పు పట్టిన, కేసీఆర్, బిఆర్ఎస్ పార్టీ చేసిన అవినీతి పనులపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జీవో నెంబర్ 51 ద్వారా సిబిఐ విచారణకు ఆదేశాలు జారీ చేయడం అభినందనీయమని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, రేవంత్ రెడ్డి సైన్యం జాతీయ ప్రధాన కార్యదర్శి కొలిపాక సదానందం మంగళవారం ప్రకటనలో తెలిపారు. గతంలో బిజెపి కేంద్ర మంత్రులైన కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు గతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిబిఐ విచారణ నిర్వహించడం లేదని విమర్శలు చేశారని, త్వరగా సిబిఐ విచారణ ప్రారంభమయ్యేలా వారు సిబిఐ డైరెక్టర్ తో మాట్లాడాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని బెల్లంపల్లిలో పట్టణంలో ఎస్బిఐ వద్ద గల కల్వర్టుపై గల అక్రమ నిర్మాణాలు వల్ల నేడు భారీ వర్షాలకు బెల్లంపల్లి బజార్ మునిగిపోయే అవకాశం ఉందన్నారు. సింగరేణికి చెందిన భూములు, దుకాణాలు, క్వార్టర్ల అక్రమాలపై నేడు తెలంగాణ విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ విక్రమ్ జీత్ సింగ్ మాన్ కు ఉత్తరాన్ని పంపించడం జరిగిందని తెలిపారు. గత బిఆర్ఎస్ హయాంలో సింగరేణిలో భూములు, దుకాణాలు స్థలాలు కబ్జాలపై విజిలెన్స్ దర్యాప్తు జరపాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గతంలో ప్రజా దర్బార్లో వినతిపత్రం అందజేయడం జరిగిందని, ఈ విషయాన్ని రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి సైతం తీసుకువెళ్లామని తెలిపారు. సింగరేణి ఆస్తుల సంరక్షణపై రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మైనింగ్ శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి లు కలగజేసుకొని, సింగరేణి ఆస్తులను సంరక్షించాలని కోరారు.

## రియల్ ఎస్టేట్ కబ్జాలను అడ్డుకోవాలి

**ప్రభుత్వ భూములను కబ్జా నుండి కాపాడుకోవాలి**

**బిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి కాదాసీ రవీందర్**



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
ప్రభుత్వ భూములను రియల్ ఎస్టేట్ కబ్జాల నుంచి కాపాడుకోవాలని బహుజన సమాజ్ పార్టీ (బిఎస్పి) రాష్ట్ర కార్యదర్శి కాదాసీ రవీందర్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లాలోని లక్షెట్టిపేట్ పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, లక్షెట్టిపేట్ మున్సిపాలిటీ తోపాటు మండలంలోని పలు గ్రామాల్లోని ప్రభుత్వ భూములు అన్యక్రాంతం అవుతున్నాయని ఆరోపించారు. ప్రభుత్వ భూములతో పాటు చెరువులు, కుంటలు, ఇరిగేషన్ కాలువలు సైతం కబ్జాకు గురవుతున్నాయన్నారు. పట్టణంలోని మోదెల శివారులోని సర్వే నెంబర్ 59/అ లోని ప్రభుత్వ భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా చేశారని ఆరోపించారు. అదేవిధంగా బోట్లకుంట, మంగలి కుంట, చాకలి కుంట, చెరువులు కబ్జాలకు గురవుతున్నాయన్నారు. బోట్లకుంటలోని ఇందిరమ్మ గద్దె ఏమైందని ప్రశ్నించారు. ఈ ప్రాంతంలోని కెనాల్ ఆ పరిసర ప్రాంత ప్రభుత్వ భూమి, చెరువు మత్తడి కబ్జాకు గురైనట్లు వెల్లడించారు. మున్సిపాలిటీ, మండలంలోని పలు చెరువులకు ఎఫ్టిఎల్, బఫెర్ జోన్ హద్దులను నిర్ధారించాలని డిమాండ్ చేశారు. ఈ కబ్జాలపై రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్ అధికారులు చూసి చూడనట్టు ఎందుకు వివరిస్తున్నారో తెలపాలన్నారు. మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ లు ప్రభుత్వ భూములను పరిరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ స్థలం ఉంటేనే ప్రజల కోసం పలు కార్యాలయాలు నిర్మించవచ్చునని అన్నారు. బిఎస్పీ జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఆగడాలకు హద్దులు లేకుండా పోతున్నాయని విమర్శించార. ప్రభుత్వ నిషేధిత భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులు లేఔట్ పేర్ల తో రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నారని, ప్రభుత్వ నిషేధిత జాబితాలోని భూములను ఎలా రిజిస్టర్ చేస్తున్నారో ఆయా శాఖ అధికారులు తెలియజేయాలన్నారు. నాలా కన్వర్షన్ లేకుండా రిజిస్ట్రేషన్లు చేస్తూ, ప్రభుత్వ ఆదాయానికి రియల్ ఎస్టేట్ వ్యాపారులు గండి కొడుతున్నారని ఆరోపించారు. మున్సిపాలిటీల తోపాటు పలు గ్రామాల్లో వెంచర్లు వేసి చుట్టుపక్కల ప్రభుత్వ భూములు కబ్జాలు చేస్తున్నారని విమర్శించారు. సరైన అనుమతులు లేకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారులు భూములను విక్రయిస్తున్న అధికారులు మామూలుగా తీసుకుంటున్న నేపథ్యంలో బిఎస్పి ఆధ్వర్యంలో త్వరలోనే ఆందోళనలు చేపడుతామని స్పష్టం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ భూములను కాపాడి, వాటి హద్దులు నిర్ణయించి, ఆ స్థలంలో బోర్డులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు నాగుల కిరణ్ బాబు, మంచిర్యాల నియోజకవర్గ అధ్యక్షుడు మోత్కూరి నారాయణ గౌడ్, బెల్లంపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు దాగం శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ వెంటనే ప్రధానమంత్రికి క్షమాపణలు చెప్పాలి

**టైమ్స్ ఆఫ్ వార్త మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాహుల్ గాంధీ వెంటనే క్షమాపణలు చెప్పాలని జిల్లా కేంద్రమైన మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ గర్మిళ్ళ జోనల్ అధ్యక్షుడు అమిరిశెట్టి రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం గర్మిళ్ళ జోనల్ పరిధిలో రాజ్ కుమార్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ బీహార్ లో ఎన్నికలలో భాగంగా ఓటు చోరీ సభలు పెడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తల్లి పైన అనుచిత వాఖ్యలు చేసి, దేశ ప్రధానమంత్రిని కించపరిచే విధంగా మాట్లాడడం సిగ్గుచేటు అని తెలిపారు. మూడుసార్లు దేశ ప్రజలు రాహుల్ గాంధీని తిరస్కరించిన సిగ్గు రావడం లేదు అని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రపంచ దేశాలు భారత ప్రధాని నరేంద్ర మోడీని కీర్తిస్తుంటే, జీర్ణించుకోలేక విమర్శలు చేస్తున్నారని, భవిష్యత్తులో దేశ ప్రజలు రాహుల్ గాంధీకి తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ జోన్ అధ్యక్షులు కర్రె చక్రవర్తి, ప్రధాన కార్యదర్శి మేరడి కొండ శ్రీనివాస్, బింగి సత్యనారాయణ, రెడ్డి మల్ల అశోక్, మద్ది సుమన్, పచ్చ వెంకటేశ్వర్లు, చిరంజీవి, రాజబాబు, కుమార స్వామి, నరేందర్, సతీష్ సత్యనారాయణ, విష్ణు, సాయి లు పాల్గొన్నారు.

## సులబ్ కార్మికులకు 4నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

**ఐఎఫ్టియు ఆధ్వర్యంలో ఏరియా జీఎం కార్యాలయం ఎదుట ధర్నా**

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలో విధులు నిర్వహిస్తున్న సులబ్ ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులకు 4 నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని ఐఎఫ్టియు నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఐఎఫ్టియు ఆధ్వర్యంలో మంగళవారం మందమర్రి పట్టణంలోని సింగరేణి ఏరియా జిఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, అనంతరం సింగరేణి అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు నాయకులు మాట్లాడుతూ, బెల్లంపల్లి పట్టణంలో విధులు నిర్వహిస్తున్న సులభ కాంట్రాక్టు కార్మికులకు సింగరేణి యాజమాన్యం, సులభ్ ఇంటర్నేషనల్ సోషల్ ఆర్గనైజేషన్ సంస్థ గత నాలుగు నెలలుగా వేతనాలు చెల్లించడం లేదన్నారు. సింగరేణి యాజమాన్యం కాంట్రాక్టు కార్మికులకు ప్రతినెల ఏడవ తేదీ లోపు వేతనాలు చెల్లించాలని ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ వేతనాలు మాత్రం నెలల తరబడి చెల్లించడం లేదని ఆరోపించారు. అదేవిధంగా సింగరేణిలో ఇతర కాంట్రాక్ట్ కార్మికులకు బోనస్, ఈఎస్ఐ, ఈపీఎఫ్, సీఎంపిఎఫ్ లు అమలు చేస్తున్నప్పటికీ సింగరేణిలో పనిచేస్తున్న సులబ్ కాంట్రాక్ట్ కార్మికులకు అమలు చేయడం లేదన్నారు. వెంటనే సులబ్ కాంట్రాక్ట్ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు నాయకులు టి శ్రీనివాస్, డి బ్రహ్మానందం, ఎండి జాఫర్, సులబ్ కార్మికులు పాల్గొన్నారు.




## రాష్ట్రస్థాయి కళోత్సవాలకు ఎంపికైన ఆదర్శ పాఠశాల విద్యార్థులు



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**
జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో గత రెండు రోజులుగా నిర్వహించిన కళోత్సవంలో పట్టణంలోని పీఎంశ్రీ తెలంగాణ మోడల్(ఆదర్శ)పాఠశాల విద్యార్థులు వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచి, జిల్లా స్థాయిలో బహుమతులు గెలుచుకొని, రాష్ట్రస్థాయి ప్రదర్శనకు ఎంపికయ్యారని పాఠశాల ప్రిన్సిపాల్ సారా తస్మిన్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. వోకల్ మ్యూజిక్ లో సోలో విభాగాల్లో పాఠశాలకు చెందిన ధర్మశాస్త్రి మొదటి బహుమతి సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అవ్వగా, వోకల్ మ్యూజిక్ గ్రూపు విభాగంలో అక్షిత్ గ్రూప్ రెండవ బహుమతి సాధించిందని, అదేవిధంగా ఫోక్ డాన్స్ గ్రూప్ విభాగంలో ఉజ్వల్ గ్రూప్ మూడో బహుమతిని సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా ఘనత సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ సారా తస్నీమ్, ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

## యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్గా శ్రీకాంత్

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**
నిజామాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా రెంజల్ మండలంలోని పేపర్ మిల్ గ్రామానికి చెందిన అబ్బోల్ల శ్రీకాంత్ ను నియమిస్తూ జాతీయ యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా ఇన్చార్జి మను జైన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ అబ్బోల్ల మాట్లాడుతూ తన నియామకానికి కృషి చేసిన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డికి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్ కు, రాష్ట్ర సోషల్ మీడియా ఇన్చార్జి నరాల నిహార్ కు, జిల్లా యూత్ కాంగ్రెస్ ఇంచార్జి వంగ లక్ష్మీకాంత్, రఘునాథ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే సంక్షేమ, అభివృద్ధి పనులను సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంబించే ప్రజా వ్యతిరేక చర్యలు ఎండగడుతాను అని అన్నారు.

TIMES OF VARTHA (02-09-2025)MAD_times of varha main (13-2).qxd 9/3/2025 6:54 AM Page 4

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం, 03-09-2025


# ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనోత్సవానికి ఏర్పాట్లు

## శోభాయాత్ర మార్గాన్ని పరిశీలించిన కలెక్టర్, సీపీ

## అపశృతులకు తావులేకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాలని ఆదేశం



**టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**
ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సాహాల నడుమ గణేష్ నిమజ్జనోత్సవం జరుపుకోవాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. పోలీస్ కమిషనర్ పి. సాయిచైతన్య, ఇతర అధికారులతో కలిసి ప్రత్యేక బస్సులో కలెక్టర్ మంగళవారం వినాయక శోభాయాత్ర కొనసాగే మార్గాలను పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని దుబ్బ ప్రాంతం నుంచి శోభాయాత్ర ప్రారంభం కానుండగా, భారీ విగ్రహాలను నిమజ్జనం చేసే యంచ శివారులోని గోదావరి బ్రిడ్జి వరకు గల మార్గాన్ని కలెక్టర్, సీ.పీ నిశితంగా పరిశీలన జరిపారు. అక్కడక్కడా చెడిపోయి ఉన్న రోడ్డును యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయించాలని పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. శోభాయాత్రకు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా రోడ్లకు ఇరువైపులా అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని, తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను పైకి భిగించాలని సూచించారు. జానకంపేట్ రైల్వే క్రాసింగ్ మీదుగా ఎనిమిది అడుగులకు పైబడి ఎత్తు కలిగిన విగ్రహాలను తరలించే వీలు లేకపోవడంతో ప్రత్యామ్నాయ మార్గంగా నందిపేట మండలంలోని ఉమ్మెడ గోదావరి బ్రిడ్జి వద్ద భారీ విగ్రహాలను నిమజ్జనం చేయనున్నారు. ఈ నేపథ్యంలో ఉమ్మెడ మార్గాన్ని, బ్రిడ్జి వద్ద గోదావరి ప్రవాహాన్ని పరిశీలించారు. యంచ గోదావరి బ్రిడ్జి తో పాటు, ఉమ్మెడ వద్ద భారీ విగ్రహాల నిమజ్జనం కోసం సరిపడా క్రేన్లను అందుబాటులో ఉంచాలని, తగిన లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని, గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని, జనరేటర్, అంబులెన్సు, మెడికల్ క్యాంపు లను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిమజ్జనోత్సవంలో ఏ చిన్న అపశ్రుతి జరగకుండా ముందస్తుగానే అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. కాగా, నిజామాబాద్ నగరంలో శోభాయాత్ర కొనసాగే దుబ్బా ప్రాంతం నుండి వినాయక బావి వరకు గల ప్రాంతాలను సైతం కలెక్టర్, సీ.పీలు సందర్శించారు. వినాయక బావి వద్ద అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్య నారాయణ, సార్వజనిక్ గణేష్ మండలి ప్రతినిధులతో కలిసి నిమ్మజన ఏర్పాట్ల విషయమై కలెక్టర్, సీ.పీ సమాలోచనలు జరిపారు. వినాయక నిమజ్జన శోభాయాత్రకు అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటున్నామని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సాహాల నడుమ శోభాయాత్ర నిర్వహించుకోవాలని సూచించారు. ప్రధానంగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా, నీటిలో మునిగి గల్లంతు కావడం, రోడ్డు ప్రమాదాలకు గురి కావడం వంటి ఘటనలు ఎక్కువగా జరిగేందుకు ఆస్కారం ఉన్నందున అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. పోలీస్, ఫైర్, ఆర్ అండ్ బీ, ట్రాన్స్కో, పంచాయతీరాజ్, ఫిషరీస్, రెవెన్యూ తదితర శాఖలన్నీ సమన్వయంతో పని చేస్తున్నాయని తెలిపారు. జానకంపేట్ రైల్వే క్రాసింగ్ వద్ద హై వోల్టేజ్ విద్యుత్ లైన్ ఉన్నందున ఎనిమిది అడుగుల కంటే ఎక్కువ ఎత్తు కలిగిన భారీ విగ్రహాలను ప్రత్యామ్నాయ మార్గం ద్వారా నిమజ్జనానికి ఉమ్మెడ గోదావరికి తరలించాలని సూచించారు. ఈ మేరకు ఉమ్మెడ వద్ద కూడా నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. పోలీసులతో సమన్వయం చేసుకుని, వారి సూచనలు పాటిస్తూ, నిర్దేశించిన మార్గం మీదుగా శోభాయాత్ర జరపాలని గణేష్ మండపాల నిర్వాహకులను కలెక్టర్ కోరారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ అంకిత్, కిరణ్ కుమార్, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిజ్ఞాన్ మాల్వియా, భైంసా డివిజన్ సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్, అదనపు డీసీపీ బస్వారెడ్డి, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఏసీపీలు రాజా వెంకట్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, మస్తాన్ రావు, మున్సిపల్, ఆర్ అండ్ బీ, అగ్నిమాపక, ఫిషరీస్, పంచాయతీరాజ్, రెవెన్యూ తదితర శాఖల అధికారులు ఉన్నారు.

# వినాయక మండలి ఆధ్వర్యంలో అన్నదానం



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:–**
పట్టణంలోని ఎస్వి టెంపుల్ ఏరియాలో వరసిద్ధి వినాయక మండలి ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్ర అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గణపతి నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని ఏడవ రోజు మండపంలో భక్తులు గణనాధునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, అనంతరం అత్యంత భక్తిశ్రద్ధలతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో వినాయక మండలి నిర్వాహకులు, కాలనీ ప్రజలు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రుల సందర్భంగా సాయి భోజన్



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి**
గణపతి నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని జిల్లాలోని బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్య దాతల సహకారంతో ఆసుపత్రిలోని గర్భిణులకు బాలింతలకు, డయాలసిస్ రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు, ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్ , రాజేశ్వరి లు తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని, గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అందజేశారు. ఈసందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్, రాజేశ్వరి లు మాట్లాడుతూ ట్రస్ట్ తో ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరించి, అన్నదానంతో తృప్తి పరుచుద్దామని పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని,మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ అని తెలిపారు. బాయిజమ్మసాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సెల్ నెంబర్లను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు జేరిపోతుల చంద్రకళ, సేవకులు పోతురాజుల తిరుపతి, సాయిబాబా, ఎస్డి జిలాని, కనుకుంట్ల ప్రశాంత్ దాతలు పాల్గొన్నారు.

# శ్రీ అనంత లక్ష్మీనారాయణ గణేష్ మండలి వద్ద అన్నదానం..



**టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్**
బోధన్ పట్టణంలోని బురుడు గల్లీలో గల శ్రీ అనంత లక్ష్మీ నారాయణ గణేష్ మండలి ఆధ్వర్యంలో మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గణనాధునికి కాలనీవాసులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండపానికి వచ్చిన భక్తుల కొరకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు వెంకటేష్, ప్రసాద్, గంగాధర్, భాస్కర్, శివ, నందు, నాని, జగదీష్, అజయ్, శేఖర్, భూమేష్, వీడిసి కోశాధికారి గమరపేట శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



# ఫ్యాక్టరీ కార్మికుల వేతనాలు చెల్లించాలి...



**టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్**
బోధన్ పట్టణంలోని నిజాం షుగర్ ఫ్యాక్టరీలో పనిచేసిన కార్మికుల వేతనాలు చెల్లించాలని నిజాం షుగర్ ఫ్యాక్టరీ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అడ్లూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం బోధన్ యూవత ఆధ్వర్యంలో నిజాం షుగర్ ఫ్యాక్టరీ ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అడ్లూరి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఫ్యాక్టరీ కార్మికుల పెండింగ్ వేతనాలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని అన్నారు. ఫ్యాక్టరీ పునరుద్ధరణపై ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని సీఎం రేవంత్ రెడ్డి నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులకు అన్ని రాజకీయ పార్టీలు అండగా ఉండాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి తక్షణం స్పందించి, పెండింగ్ లో ఉన్న కార్మికుల వేతనాల చెల్లింపులో ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని అన్నారు. కార్మికులకు ఇచ్చిన హామీలను విస్మరిస్తే బోధన్ యువత ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బోధన్ యువత సభ్యులు గంధం రాజేష్, బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరివెసు సంతోష్ కురుమ, కార్మిక నాయకుడు రవిశంకర్ గౌడ్, బీఎస్పీ అసెంబ్లీ ఇంచార్జ్ నీరడి రవి, బిజెపి నాయకుడు కందికట్ల వాసు, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు జూనైద్, బారసా నాయకులు ప్రవీణ్ జాదవ్, దళిత సంఘం నాయకులు నీరేడి రవి, విద్యార్థి నాయకులు నాగరాజు, బీఆర్ఎస్ నాయకులు మహ్మద్ షేక్ తదితరులున్నారు.

# అభివృద్ధి పనులను శరవేగంగా పూర్తి చేయాలి

## కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి

**టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ కలెక్టరేట్**
జిల్లాలో వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను తక్షణమే ప్రారంభించి శరవేగంగా పూర్తి చేయించాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. నిజామాబాద్ నగర పాలక సంస్థతో పాటు బోధన్, ఆర్మూర్, భీమ్గల్ మున్సిపల్ పట్టణాలలో డబుల్ బెడ్ రూం ఇళ్లకు సంబంధించిన పెండింగ్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ లతో కలిసి అధికారులతో ఇందిరమ్మ ఇళ్లు, డబుల్ బెడ్ రూం ఇళ్ల అసంపూర్తి పనులు, ఇతర పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.., స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చే నాటికే సాధ్యమైనంత వరకు పెండింగ్ పనులను పూర్తి చేసి, ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలని సూచించారు. అర్బన్ ఏరియాలలో పెండింగ్లో ఉన్న రెండు పడక గదుల ఇళ్ల సదుపాయాల కల్పన పనులను పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ కనెక్షన్లు, మంచినీటి సరఫరా, రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాల కల్పన పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ పై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అన్నారు. మంజూరీ తెలుపబడిన లబ్ధిదారులు అందరూ తక్షణమే మార్కింగ్ చేసుకుని ఇంటి నిర్మాణం చేపట్టేలా చొరవ చూపాలని అన్నారు. లబ్దిదారులకు ఐకేపీ, మెప్మా ద్వారా విరివిరిగా రుణాలు మంజూరయ్యేలా చూడాలన్నారు. అదేవిధంగా అసంపూర్తిగా ఉన్న ఆరోగ్య ఉప కేంద్రాలు, అంగన్వాడీ సెంటర్ల భవనాల నిర్మాణాలు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించాలని సూచించారు. ఈ సందర్భంగా ఒక్కో శాఖ వారీగా పనుల ప్రగతిని కలెక్టర్ సమీక్షిస్తూ, అధికారులకు సూచనలు చేశారు. సమీక్షలో జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, హౌసింగ్ పీ.డీ పవన్ కుమార్, డీపీఓ శ్రీనివాస్, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ తదితరులు పాల్గొన్నారు.



# దుబ్బాతండాలో కేంద్ర బృందం పర్యటన...

## సుపోషన్ అభియాన్ పథకం పై పరిశీలన..

## అంగన్వాడీ టీచర్ ను అభినందించిన సభ్యులు...



**టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి**
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'సుపోషిత్ గ్రామ పంచాయతీ అభియాన్' కార్యక్రమం కింద నిజామాబాదు జిల్లాలో ఎంపికైన ఎనిమిది గ్రామ పంచాయతీల్లో, ఎడపల్లి మండలంలోని దుబ్బాతండా ఒకటిగా నిలిచింది. ఇందులో భాగంగా, దుబ్బాతండా గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం, పంచాయతీ కార్యాలయాలను పరిశీలించడానికి మంగళవారం ఒక కేంద్ర బృందం పర్యటించింది. ఈ బృందంలో రాజస్థాన్కు చెందిన డిప్యూటీ డైరెక్టర్ ఓంప్రకాష్, సీడీపీఓ రావత్ రామ్ ఉన్నారు. వీరికి ఐసీడీఎస్ పిడి రసూల్ బీతో పాటు ఉన్నారు. ఈ పర్యటన సందర్భంగా కేంద్ర బృందం సభ్యులు మాట్లాడుతూ...దేశంలో పోషకాహార లోపాన్ని నివారించడమే సుపోషిత్ గ్రామ పంచాయతీ అభియాన్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ పథకం కేవలం ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాదని, గ్రామాలను పోషకాహార లోపం లేని ప్రాంతాలుగా మార్చడమే దీని ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. దీనిలో భాగంగా, అంగన్వాడీ కార్యకర్తలు అందించే సేవలను మండలస్థాయి నుండి గ్రామ పంచాయతీ వరకు ఆన్లైన్లో నమోదు చేస్తారని, ఈ వివరాల ఆధారంగానే అంగన్వాడీ కేంద్రాలను ఎంపిక చేస్తారని వివరించారు. కేంద్ర బృందం సభ్యులు దుబ్బాతండా అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి, అక్కడ ఆన్లైన్లో నమోదు చేసిన వివరాలు, క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవ పరిస్థితులు ఒకేలా ఉండటాన్ని గమనించారు. దీంతో వారు సంతృప్తి వ్యక్తం చేస్తూ, అంగన్వాడీ టీచర్ ను ఆయాను అభినందించారు. ఈ కార్యక్రమంలోబోధన్ సీడీపీఓ పద్మ, ఎడపల్లి సూపర్ వైజర్ సావిత్రి, అంగన్వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, పాల్గొన్నారు.

# జిల్లాలో వ్యవసాయ యాంత్రీకరణ అభివృద్ధి దిశగా చర్యలు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:–**
వ్యవసాయ సాగును సులభతరం చేసేందుకు ప్రభుత్వం వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా వ్యవసాయ, గ్రామీణ అభివృద్ధి, బ్యాంకింగ్, ఉద్యానవన, పట్టు పరిశ్రమల శాఖల అధికారులతో వ్యవసాయ యాంత్రికరణ, జాతీయ ఆహార భద్రత పథకం అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, రైతుల శారీరక శ్రమను తగ్గించి వ్యవసాయ సాగులో పనిముట్ల వినియోగాన్ని పెంపొందించి పంట సాగును సులభతరం చేసేందుకు ప్రభుత్వం వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా అవకాశం కల్పిస్తుందని తెలిపారు. ఈ నేపథ్యంలో 2025 – 26 సంవత్సరానికి గాను పథకం అమలు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లాలోని అన్ని మండలాలలో లబ్ధిదారుల ఎంపికకు కార్యచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. మొక్కల సంరక్షణ, ట్రాక్టర్ సహాయ పరికరాలతో పాటు వివిధ రకాలైన పరికరాలను వినియోగించి జిల్లాలోని 3 వేల 458 హెక్టార్లలో పంట సాగు కొరకు 2 కోట్ల 35 లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ పథకంలో ఎస్సి, ఎస్టి, మహిళా రైతులు, చిన్న కమతాల రైతులకు 50 శాతం రాయితీ, పెద్ద కమతాలు, మిగతా రైతులకు 40 శాతం రాయితీతో పరికరాలు అందించడం జరుగుతుందని వివరించారు. జాతీయ ఆహార భద్రత, పోషణ పథకం క్రింద 2025 – 26 సంవత్సరానికి గాను వానాకాలం 2025, యాసంగి 2025–26 గాను 4 వేల 432 హెక్టార్లలో వరి ధాన్యం, పప్పు ధాన్యాలు, పత్తి పంటలు సాగు చేసేందుకు 57 లక్షల రూపాయలతో లక్ష్యాలను ఆమోదించడం జరిగిందని తెలిపారు. ఈ పథకం క్రింద వానాకాలం 2025 కు గాను 100 శాతం రాయితీతో 24 క్వింటాళ్ల వరి (డెమో), 50 శాతం రాయితీతో 66.8 క్వింటాళ్ల వరి (సాధారణ) విత్తనాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని అన్ని మండలాలలో ఈ పథకం అమలు చేసే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, వరి విత్తనాలతో పాటు సేంద్రియ ఎరువులు, పిపి కెమికల్స్ పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో వ్యవసాయ సాగు విస్తీర్ణం పెంపొందించే దిశగా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి భుక్యా ఛాత్రు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి అనిత, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
03-09-2025


# 'మహనీయుడు వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి'

**ఘనంగా వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి వర్ధంతి**

**నివాళులర్పించిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి**

**నిజామాబాద్ రూరల్**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర రెడ్డి వర్ధంతి సందర్భంగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి ఆ మహానేతకు ఘనంగా నివాళు లర్పించారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నిజాంబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి మాట్లాడుతూ పార్టీలకు కులాలకు మతాలకు అతీతంగా జనహృదయాలు నిలిచిపోయిన మహానేత డాక్టర్ వై. యస్. రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మంచి ముఖ్యమంత్రి పేరు తెచ్చుకున్నాడని, ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, ఆరోగ్యశ్రీ, ఉచిత కరెంటు, ఇందిరమ్మ ఇండ్లు, రుణమాఫీ వంటి పథకాలను ఆయన ప్రవేశపెట్టారని అన్నారు. ఆయన 2004 నుంచి 2009 వరకు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే ఇటువంటి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. స్వర్గీయ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నిజామాబాద్ జిల్లాకు మెడికల్ కాలేజ్, తెలంగాణ యూనివర్సిటీ, బాసర వద్ద ఐఐఐటి, విద్య, ఇరిగేషన్ వంటి అభివృద్ధి కార్యక్రమాలు వచ్చాయని అన్నారు. అదే విధంగా నిజామాబాద్ జిల్లాకు నిజాం సాగర్ నుంచి గుత్ప, అలీసాగర్ ఎత్తిపోతల పథకం ద్వారా నీళ్లు వచ్చాయని గుర్తు చేశారు. 90 వేల ఎకరాల పంట భూములకు నీరును తీసుకొచ్చిన ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డిది అని అన్నారు. మన నిజామాబాద్ జిల్లాకు ఎంతో కృషి చేశారని అన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత టిఆర్ఎస్ ప్రభుత్వం ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయాలని అన్నారు, మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరోగ్యశ్రీ వంటి సంక్షేమ పథకాలకు పెద్దపీట వేసినది అన్నారు. రైతుల ప్రభుత్వం రైతులను రాజులు చేసే ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని, పంట రుణమాఫీ, రైతు భరోసా వంటి సంక్షేమ పథకాలు అమలు చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డిలికెట్ శేఖర్ గౌడ్, ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, డీసీసీ డెలికెట్ ధర్మగౌడ్, కాంగ్రెస్ అధ్యక్షులు అమృతపూర్ గంగాధర్, నిజామాబాద్ రూరల్ యూత్ నాయకులు ఉమ్మాజీ నరేష్, ఏఎంసీ డైరెక్టర్లు నరేందర్, రాజలింగం, గంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రన్న, వాసు బాబు, రమేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

# కాలేశ్వరంపై సిబిఐ విచారణ సిగ్గుచేటు

- దర్యాప్తు వెనుక కాంగ్రెస్ కుట్ర
- రేవంత్ రెడ్డి చెప్పేదొకటి చేసేది ఒకటి
- తెలంగాణ ప్రజలను నిండా ముంచి సీఎం ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- బిఆర్ఎస్ నగర అధ్యక్షుడు సిర్ప రాజు, మాజీ నుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు తోనే కాలేశ్వరంపై నిందలు వేస్తుందన్నారు. ఎలక్షన్స్ ఉన్నాయంటే చాలు.. కాళేశ్వరాన్ని ముందు పెట్టి ఓట్లు దండుకుంటున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. సిబిఐ దర్యాప్తు వెనుక రేవంత్ బాబుల అస్త్రం ఉన్నట్లు తెలుస్తుందని అనుమానం వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బిజెపి ఒకటి కాకుంటే సీబీఐకి ఎందుకు అప్పగిస్తారని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు గుండెకాయ వంటిదని, తెలంగాణ ప్రజలు సుఖశాంతులతో ఉండాలనే ఉద్దేశంతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రాజెక్ట్ కాలేశ్వరం లేనిపోని నిందలు వేసి కాళేశ్వరం ప్రాజెక్టును పక్క ద్రోవ పట్టించి ఆంధ్రప్రదేశ్ కు నీళ్లు ఇవ్వాలనే ఉద్దేశంతో ఆంధ్ర పాలకుడైన రేవంత్ రెడ్డి నాటకం ఆడుతున్నాడన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు గురించి ప్రపంచమంతా చెప్పుకుంటుంటే కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం నిందలు వేసి కాళేశ్వరం ప్రాజెక్టుని ఎలా కూల్చాలో చూస్తుందన్నారు. తెలంగాణ ప్రజలు ఎలా ఉన్నారు..? అభివృద్ధి ఎలా ఉంది అనే విషయాన్ని పక్కన పెట్టి నోరు విప్పితే కేసిఆర్ తప్ప వేరే మాటే లేకుండా పోయిందన్నారు. కెసిఆర్ ను వ్యక్తిగతంగా టార్గెట్ చేసి తెలంగాణ ప్రజలను మోసం చేస్తూ ప్రతి ఎన్నికల ముందు ఇలాంటి నాటకాలు ఆడటం కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. కెసిఆర్ ను టచ్ చేస్తే తెలంగాణ అగ్నిగుండం అవుతుందని తెలంగాణ ప్రజలే హెచ్చరిస్తున్న వినకుండా పదే పదే కేసీఆర్ని కలవరిస్తున్న రేవంత్ రెడ్డికి త్వరలోనే తగిన శాస్త్రి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సత్యప్రకాష్ సుజిత్ సింగ్, నవీద్ ఇక్బాల్, గాండ్ల లింగం, మాకురవి, పాట సంతోష్, సదానంద్, చింతకాయల రాజు, మల్కె మహేందర్, ఆకాష్, విఠల్, మధుకర్ రెడ్డి, అగ్గు సంతోష్, శ్రీనివాస్ గౌడ్, గంగామణి సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో ప్రైవేటు డిగ్రీ కళాశాలల సమావేశం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ డిగ్రీ, పేజీ కళాశాల యాజమాన్యం వర్గ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణలోని ఆరు యూనివర్సిటీల అధ్యక్ష, కార్యదర్శులు, ఎక్స్యూటివ్ మెంబర్స్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణలో ఉన్న అనేక సమస్యలను చర్చించారు. ఇందులో ముఖ్యంగా గత నాలుగు సంవత్సరాలుగా రాని ఫీజు రియంబర్స్మెంట్ పై సుదీర్ఘ చర్చ జరిగింది. రాబోయే కాలంలో ప్రైవేట్ కళాశాల మనిగడ ప్రశ్నార్ధకంగా మారుతుందని ఆ వేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యూనివర్సిటీ మేనేజ్మెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్కే గ్రూప్ సీఈవో డాక్టర్ ఎం. జైపాల్ రెడ్డి, కార్యదర్శి కేర్ కళాశాల సుధాకర్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు సూర్యనారాయణ రెడ్డి, కార్యదర్శి రామకృష్ణ, ట్రెజరర్ శంకర్, వివిధ యూనివర్సిటీల అధ్యక్ష కార్యదర్శులు, రాష్ట్ర కార్యవర్గం పాల్గొన్నారు.

# కాంగ్రెస్ భవన్‌లో వైయస్సార్ కు ఘనంగా నివాళి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కేశ వేణు అధ్యక్షతన ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాల చేసి ఘనంగా కాంగ్రెస్ నాయకులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేశ వేణు మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఎల్లప్పుడూ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే వ్యక్తి అని, ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆయన చేసిన సేవలు చరిత్రలో నిలిచిపోతాయని, ప్రజల మధ్య తేడా చూడకుండా అందరూ అభివృద్ధి చెందాలని ఆలోచించే వ్యక్తి అని, అందులో భాగంగా విద్యార్థుల కొరకు ఫీజు రియంబర్స్మెంట్ స్కీంను తీసుకురావడం జరిగిందన్నారు. అదేవిధంగా పేద కుటుంబాలకు వైద్యం అందాలనే ఆలోచనతో ఆరోగ్యశ్రీని తీసుకువచ్చి వైద్యానికి అయ్యే ఖర్చు సులభతరం చేశారని, అదేవిధంగా 108, 102, 104 అంబులెన్సులను తీసుకువచ్చి క్షతగాత్రులను నిమిషాలలో ఆసుపత్రికి తీసుకువచ్చే రవాణా వ్యవస్థను తీసుకువచ్చిన మహనీయుడు అని కొనియాడారు. అంతేకాకుండా రైతుల కొరకు ఉచిత 24 గంటల కరెంటును అందించిన మహనీయుడని, రైతు రుణమాఫీ చేసిన గొప్ప నాయకుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని కేశ వేణు అన్నారు. రాజశేఖరరెడ్డి ఎల్లప్పుడూ పేద ప్రజల పక్షాన ఆలోచిస్తూ పేద ప్రజల అభివృద్ధి తన సంతోషంగా భావించి ఎల్లప్పుడూ సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించిన వ్యక్తి అని ప్రతిపక్షాలు అని తేడా లేకుండా అందరిని సమానంగా చూసిన వ్యక్తి అని, రాజశేఖర్ రెడ్డి మరణించిన తర్వాత రాష్ట్రం మొత్తం కన్నీటి మయం అయ్యిందని, ప్రతి ఒక్కరూ రాజశేఖర్ రెడ్డి లేరు అని మాటను జీర్ణించుకోలేకపోయారని, ఆయన లేని లోటు ఎన్నటికీ తీర్చలేనిదని కేశ వేణు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సంతోష్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రాజేంద్రప్రసాద్, జండా గుడి చైర్మన్ ప్రమోద్, నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు వినయ్, బంటు బలరాం, కొండపాక రాజేష్, రమేష్, పుప్పాల విజయ, ముసు పటేల్, శుభం తదితరులున్నారు.

# కాళేశ్వరంపై సీబీఐ విచారణ రైతులపై కుట్రే..

**బిఆర్ఎస్ నాయకుల ఆందోళన...**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం సీబీఐ విచారణకు ఆదేశించడంపై బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఇది రైతులపై విచారణ చేపట్టడమేనని ఆరోపిస్తూ మంగళవారం ఎడపల్లి మండలంలో రాస్తారోకో నిర్వహించారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం సిగ్గుచేటని, దీని వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని వారు పేర్కొన్నారు. ఎడపల్లి మాజీ ఎంపీపీ శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీరామ్ ఆధ్వర్యంలో మండల బీఆర్ఎస్ శ్రేణులు సాటాపూర్ గేటు వద్ద బోధన్-నిజామాబాద్ ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... లక్షల ఎకరాలకు సాగు నీరందించిన కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించిన కేసీఆర్‌ను అభినందించాల్సింది పోయి, రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. కేసీఆర్‌పై సీబీఐ విచారణ అంటే రైతులపైనే విచారణ చేపట్టడమని వారు అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని, స్థానిక సంస్థల ఎన్నికలను కూడా జాప్యం చేస్తోందని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడుతున్నారని, వ్యవసాయ రంగంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఈరాస్తారోకో కారణంగా రోడ్డుకు ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న ఎడపల్లి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని నిరసనకారులను శాంతింపజేసి, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ఆకుల శ్రీనివాస్,సీనియర్ నాయకులు రవీందర్ గౌడ్,శ్రీనివాస్, సురేష్ గౌడ్,యాదగిరి గౌడ్, ఉండి నాగేందర్, మేషక్ రాజు,నాగరాజు,బట్టు హన్మాండ్లు, సుమన్, పార్టీకార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ శోభయాత్రాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయ గుప్తా**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యుడు ధన్ పాల్ సూర్యనారాయణ జిల్లా కలెక్టర్ టీ. వినయ్ కృష్ణ రెడ్డి, పోలీస్ కమీషనర్ పీ. సాయి చైతన్య తో కలిసి గణేష్ శోభాయాత్ర రూట్ మ్యాప్, వినాయకుల భావి దగ్గర జరిగే నిమజ్జన కార్యక్రమాల ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు ప్రధాన రోడ్లు, శోభాయాత్ర మార్గాలు, నిమజ్జన గట్ల వద్ద తీసుకోవాల్సిన భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుద్ధ్యం, విద్యుత్ సౌకర్యాలు తదితర అంశాలను పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులకు తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు భద్రతగా శాంతియుత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలన్నారు. ప్రభుత్వ యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తున్నదని తెలిపారు. నిమజ్జన దినాన ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తి సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్, పోలీస్ కమీషనర్ గణేష్ నిమజ్జన ఏర్పాట్లకు సంబంధించి తీసుకుంటున్న చర్యలను ఎమ్మెల్యేకు వివరించారు. అన్ని శాఖల సమన్వయంతో పటిష్టమైన ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అంకిత్, నగర మున్సిపల్ కమీషనర్ దిలీప్ కుమార్, జిల్లా అధికారులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ ఐఎమ్‌బీఏ కోర్సును రెగ్యులర్ చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



అత్యధిక శాతం పేద విద్యార్థులు చదువుకునే తెలంగాణ యూనివర్సిటీలో కోర్సును సెల్ఫ్ ఫైనాన్స్ గా మార్చటం సరైంది కాదని పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కు తే యూ పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ యూనివర్సిటీ లో మెజారిటీ పేద విద్యార్థులు చదువుకుంటారని, రెంగులర్ కోర్సును సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుగా మార్చటం అంటేనే విద్యార్థులకు అదనపు ఆర్థిక భారం వేస్తూ అడ్మిషన్స్ తగ్గిపోయేలా చేసి కోర్సును ఎత్తివేసే కుట్ర అని విమర్శించారు. సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులకు ప్రభుత్వం ఇవ్వాల్సిన ట్యూషన్ ఫీజును పూర్తి స్థాయిలో ఇవ్వదని అన్నారు. విద్యార్థులకు వ్యతిరేకంగా తీసుకున్న నిర్ణయాలపై ప్రభుత్వ మరియు యూనివర్సిటీ అధికారుల తీరు సరైంది కాదన్నారు. విద్యార్థులకు సకాలంలో ట్యూషన్ ఫీజు, స్కాలర్షిప్ లను విడుదల చేయాలని, పి జి ఇంటిగ్రేటెడ్ విద్యారులకు నెలకు 3000 రూపాయలు స్టైఫండ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ తే. యూ నాయకులు ప్రిన్స్, దేవిక, గౌతం రాజ్, బిందు, భారత్, అక్షయ్ తదితదిరులు పాల్గొన్నారు.

# ఎడపల్లిలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ..



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

పేదల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని,గత పదేళ్లుగా ఎదురుచూస్తున్న పేదలకు కేవలం18నెలల్లోనే కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేస్తుందని దూపల్లి సొసైటీ డైరెక్టర్ నీరడి రవి కుమార్ తెలిపారు.ఎడపల్లి మండలంలోని పోచారం గ్రామంలో మంగళవారం నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా లబ్ధిదారులకు కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా నీరడి రవి కుమార్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తోందని అన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, కానీ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18నెలల్లోనే రాష్ట్రంలో పేదలకు రేషన్ కార్డుల పంపిణీని ప్రారంభించిందని ఆయన చెప్పారు. పోచారం గ్రామంలో కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో 22మందికి కార్డులు మంజూరయ్యాయని ఆయన వెల్లడించారు.అలాగే, కొత్త సభ్యులను చేర్చుకునేందుకు వచ్చిన దరఖాస్తులలో 300కార్డులు ఆమోదం పొందాయని వివరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఏఎంసి డైరెక్టర్ నీరడీ సాయన్న,గ్రామకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టిబాబు, బాజన్నోళ్ల గంగారాం,సుంకరి సుదర్శన్, గోవింద్ రెడ్డి, కట్టలక్ష్మయ్య, కోల విజయ్ చందర్, రాజ్ కుమార్, దండంకుమార్, కట్టసాయిలు, బెజ్జంకి కొమురయ్య,తాడెం నవీన్, మతాబ్, రజాక్, తాడెం అనిల్,తదితరులు పాల్గొన్నారు.

# గౌరీపుత్ర గణేష్ మండలి వద్ద అన్న ప్రసాద వితరణ మహోత్సవం..

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండలంలోని దామరంచ గ్రామంలో గౌరీపుత్ర గణేష్ మండలి ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గణేష్ నవరాత్రులలో భాగంగా ప్రతి ఏటా అన్న ప్రసాద వితరణ నిర్వహిస్తున్నట్లు బోయిని గోపాల్ తే లిపారు.కాలనీలోని పెద్దలు, మహిళలు, తదితరులు, పాల్గొని తీర్థప్రసాదంపుచ్చుకు న్నారు.గణనాథుని ఆశీస్సులు గ్రమస్తులపై ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కుర్మలక్ష్మణ్,ఏడాకులమోహన్,బోయినిసాయిలు,బోయిని గంగాధర్ఏడాకుల సాయిలు గ్రామస్తులు, గ్రామ పెద్దలు, తదితరులు, పాల్గొన్నారు.

TIMES OF VARTHA (02-09-2025)MAD_times of varha main (13-2).qxd 9/3/2025 6:54 AM Page 6

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
03-09-2025


# అమాయకుల భూములపై కన్ను, కబ్జా ఆరోపణలు

## రిటైర్డ్ ఆర్మీ జవాన్ నిర్వాకం

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ / నందిపేట్**

దేశానికి సేవ చేసి ప్రజల భద్రత కోసం తమ జీవితాలను త్యాగం చేసిన ఆర్మీ జవాన్ల పట్ల ప్రజలకు ఎంతో గౌరవం ఉంటుంది. అయితే, నిజామాబాద్ జిల్లా నందిపేట్ మండలం చీంరాజ్ పల్లి గ్రామంలో ఒక రిటైర్డ్ ఆర్మీ జవాన్ భూ కబ్జాకు పాల్పడుతున్నాడనే ఆరోపణలు కలకలం సృష్టిస్తున్నాయి. ఈ రిటైర్డ్ జవాన్ తన పలుకుబడిని ఉపయోగించి అమాయక సామాన్య ప్రజల భూములను అక్రమంగా ఆక్రమించుకుంటున్నాడని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే నందిపేట్ మండలంలోని చిమ్రాజ్ పల్లి గ్రామంలో నివాసముంటున్న రిటైర్డ్ ఆర్మీ జవాన్ స్థానిక ప్రజలకు గుబులు రేపుతున్నాడు. ఇక్కడ నివాసముంటున్న కొందరు పేద, మధ్య తరగతి కుటుంబాలు తమకు వారసత్వంగా వచ్చిన, కష్టపడి కొనుక్కున్న భూములను కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపిస్తున్నారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం ఆ రిటైర్డ్ జవాన్ తన ఆర్మీ నేపథ్యాన్ని అడ్డుపెట్టుకొని నేను మాజీ సైనికుడిని, నన్ను ఎవరూ ఏమీ చేయలేరు... అని బెదిరింపులకు పాల్పడుతున్నాడని చెబుతున్నారు. అంతేకాకుండా నకిలీ పత్రాలు సృష్టించి కొంతమంది బాధితుల భూములకు సంబంధించిన నకిలీ పత్రాలు సృష్టించి, ఆ భూమి తనదే అని వాదిస్తున్నాడని ఆరోపణలున్నాయి. గ్రామ పెద్దల సహాయంతో కొందరు స్థానిక నాయకులు, గ్రామ పెద్దలను ప్రభావితం చేసి ఈ భూ కబ్జా వ్యవహారాలను నడిపిస్తున్నాడని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. జీవితమంతా కష్టపడి సంపాదించిన డబ్బుతో స్థలం కొనుగోలు చేసుకుంటే, ఇప్పుడు ఒక మాజీ జవాన్ వచ్చి తమని బెదిరిస్తున్నాడని, దేశాన్ని కాపాడినవారు ఇలాంటి పనులు చేస్తారని కలలో కూడా ఊహించలేదనీ బాధితుడు కన్నీటితో ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.

### అధికారుల నిర్లక్ష్యం?



ఈ భూ కబ్జా వ్యవహారంపై బాధితులు పోలీసులకు, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ తమకు న్యాయం జరగడం లేదని వాపోతున్నారు. మాజీ సైనికుడు కావడంతో అధికారులు కూడా ఈ విషయంలో జోక్యం చేసుకోవడానికి వెనుకాడతున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంలో పోలీసులు, రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించి, బాధితులకు న్యాయం చేయాలని స్థానిక ప్రజలు, ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. దేశానికి సేవ చేసిన వ్యక్తుల గౌరవం నిలబెట్టేలా ఈ అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## సీబీఐ కేసులపై బీఆర్ఎస్ నిరసన

**టైమ్స్ ఆఫ్ వార్త-బాన్సువాడ**



తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్‌పై సీబీఐ అక్రమ కేసును ఖండిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం బాన్సువాడ అంబేద్కర్ చౌరస్తాలో నిరసన చేపట్టారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షైక్ జుబ్బేర్ మాట్లాడుతూ కాళేశ్వరం 94 వేల కోట్ల ప్రాజెక్ట్. ఇందులో ఒక్క మేడిగడ్డ రిపేరు ఖర్చు 150-200 కోట్లు మాత్రమే. అది కూడా నిర్మాణ సంస్థ భరిస్తుంది. ప్రాజెక్టును సీబీఐకి అప్పగించడం అంటే నీళ్లను ఆంధ్రాకి తరలించే కుట్రకు మార్గం వేయడం అన్నారు. రైతు బంధు, రైతు భీమా, 24 గంటల కరెంటు, మిషన్ భగీరథ వంటి పథకాల కోసం కేసీఆర్‌పై కేసులు పెడుతున్నారని ఆయన మండిపడ్డారు. రైతులకు వెంటనే యూరియా అందించకపోతే బీఆర్ఎస్ పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో డాక్టర్ దుద్దాల అంజిరెడ్డి, ఎర్రవట్టి సాయిబాబా, మోచి గణేష్, గాండ్ల కృష్ణ, మహేష్, రమేష్ యాదవ్, శివసూరి, మొగులయ్య, అనిల్, వసంత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## సంపూర్ణ అక్షరాస్యతే ఉల్లాస్ లక్ష్యం..

### ఎంఈఓ గాలప్ప



**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**

సమాజంలో ప్రతి ఒక్కరూ అక్షరాస్యులుగా మారాలనే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టిన "ఉల్లాస్ - నవభారత్ అక్షరాస్యత కార్యక్రమం" గురించి ఎడపల్లి మండల విద్యాధికారి (ఎంఈఓ) గాలప్ప వివరించారు. ఎడపల్లి మండలంలోని తెలుగు మీడియం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం జరిగిన ఈకార్యక్రమంపై ప్రధానోపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంఈఓ గాలప్ప మాట్లాడుతూ, 15 సంవత్సరాలు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్నవారికి ప్రాథమిక అక్షరాస్యతతో పాటు, సంఖ్యల గురించిన అవగాహన కల్పించడం ఉల్లాస్ ముఖ్య లక్ష్యమని చెప్పారు. ఈ కార్యక్రమం కేవలం చదవడం, రాయడం వరకే పరిమితం కాకుండా, ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత, ఆరోగ్య అవగాహన వంటి ముఖ్యమైన జీవన నైపుణ్యాలను కూడా నేర్పుతుందని వివరించారు. పాఠశాలకు వెళ్లలేని లేదా నిరక్షరాస్యులైన పెద్దలను 2027 నాటికి 100% అక్షరాస్యులుగా మార్చడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ధ్యేయమని గాలప్ప స్పష్టం చేశారు. అభ్యాసకుల పురోగతిని తెలుసుకోవడానికి "ఉల్లాస్ మొబైల్ యాప్" లో "ఎఫ్.ఎల్.ఎన్.ఏ.టి" (ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ అసెస్మెంట్ టెస్ట్) వంటి మూల్యాంకనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మండలంలోని 17 గ్రామాలకు చెందిన ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## అన్నదానం..



**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**

చింతకాని మండలం నాగులవంచ లో సినిమా హల్ బజారులో అన్నదాన కార్యక్రమం జరిగింది. కమిటీ వారు మాట్లాడుతూ అన్ని ధానాలలో అన్నదానం చాలా గొప్పది అని అన్నారు. ప్రతి ఒక్కరు ఈ అన్నదాననికి ముందుకు వచ్చి సహాయం చేసిన వారికి కృతజ్ఞులు తెలిపాడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న కమిటీ వారు షేక్ ఖాసీ,కొల్లి పవన్ కళ్యాణ్,కొల్లి గోపి కృష్ణ,తుపాకుల వెంకటేష్,జల్లా ప్రసాద్,చిదిరాల వెంకటేష్,ఆళ్ల శివ ,మరీదు ఆంజనేయులు,షేక్ సైదులు,ఉపేందర్,కంచర్ల ప్రభుదాసు,సిద్దు,అనగాని వెంకన్న, కొల్లి వెంకటేశ్వర్లు,కంభం సత్యం,జొన్నలగడ్డ వంశీ,కంభం రామకృష్ణ, శ్రీకృష్ణ,వేముల వీరబాబు,ప్రకాష్,దేశబోయిన గోపి కృష్ణ,బట్టు పాల్గొన్నారు.

## చెన్నకేశవ యూత్ ఆధ్వర్యంలో వినాయక పూజలు

**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**

శ్రీ చెన్నకేశవ స్వామి టెంపుల్ రోడ్ నందు 4 వ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ చెన్నకేశవ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి వినాయకుని విగ్రహం దగ్గర చింతకాని మండల ప్రెస్ క్లబ్ కార్యదర్శి, దిశ రిపోర్టర్ వెన్నబోయిన సురేందర్ ,నది ధాత్రిక పత్రిక రిపోర్టర్ దునుకుల వీరేందర్ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేకమైన పూజలు నిర్వహించడం జరిగింది. ఈయొక్క కార్యక్రమంలో చెన్నకేశవ యూత్ అధ్యక్షుడు ఉప్పెల్లి నాగార్జున, ఉపాధ్యక్షుడు గంధసిరి రాజేష్ ,కమిటీ సభ్యులు కౌశిక్,చరణ్,చరణ్ వినయ్, గౌతమ్,రామకృష్ణ,శేఖర్,భక్తులు కామగాని బుచ్చయ్య,గంధసిరి శ్రీను, కొంపెల్లి శ్రీను, గడ్డం వెంకటేశ్వర్లు, గంధసిరి వెంకటేశ్వర్లు ,తాళ్లూరి వెంకటేశ్వర్లు ,జాజాల రాజు జాజాల నాగరాజు, ఆడెపు శేషగిరి పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ సంక్షేమ ప్రభుత్వం..

### కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు చట్టు వెంకటేశ్వర్లు

**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**


బీసీలకు 43% రిజర్వేషన్లకు అంకితభావంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు చట్టు వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రం చింతకానిలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 43% రిజర్వేషన్లు అమలు చేసేందుకై పోరాడుతున్నదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో పకడ్బందీగా బీసీ కులగలను చేసి బీసీ బిల్లును తెచ్చి, వెనకబడిన తరగతులకు రాజకీయ సుస్థిర స్థానం కల్పించాలన్న ఆకాంక్షతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేయడం శుభ పరిణామం అని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే ల ఆశయాల మేరకు బీసీలకు జనాభా ప్రకారం వారి వాటా ఉండాలన్న లక్ష్యంతో పని చేస్తూ, బలహీన వర్గాలకు పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై బి ఆర్ ఎస్, బిజెపి పార్టీలు కుట్రలు చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేపట్టిందని, బీసీ కమిషన్ వేసి అసెంబ్లీ, మండలిలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చేస్తూ బిల్లు చేయడం కాంగ్రెస్ నిబద్ధతకు నిదర్శనం కాదని సూటిగా ప్రశ్నించారు. బీసీ బిల్లును గవర్నర్, రాష్ట్రపతికి పంపి ఆలస్యం అవుతుంటే, కోర్టు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ చేయమంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్డినెన్స్ తెచ్చిందని తెలియజేశారు. కులగణన, బీసీ కమిషన్, డేడికేషన్ కమిషన్ తో పాటు క్యాబినెట్ ఆమోదం, అసెంబ్లీ ఆమోదం ఆర్డినెన్స్ తెచ్చి బీసీ ప్రజల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం నిలబడిందని స్పష్టం చేశారు. అసెంబ్లీలో రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేస్తూ బిల్లు తెచ్చిన ఘనత కాంగ్రెస్ అన్నారు. పదేళ్ల పరిపాలనలో కెసిఆర్ బలహీన వర్గాలను అనగదొక్కారని విమర్శించారు. రాజకీయ, సాంకేతిక న్యాయపరమైన అడ్డంకులు వచ్చిన ఎదుర్కొని నేడు బీసీల రిజర్వేషన్ల విషయంలో సమర్థవంతంగా చిత్తశుద్ధిగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదని ,కాంగ్రెస్ మాట ఇస్తే నెరవేరుతుందని అన్నారు.



కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, హామీల అమలు, బిసి రిజర్వేషన్ల సాధన లక్ష్యంగా కొనసాగుతున్నదన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలందరూ కాంగ్రెస్ పక్షాన అండగా ఉండాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు బీసీ ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కంచుమర్తి రామకృష్ణ (ఆర్కే) కూరపాటి కిషోర్, బందెల నాగార్జున, కన్నెబోయిన గోపి, కోపురి పూర్ణయ్య, బోర్ర ప్రసాద్ రావు, తూము కోటేశ్వరరావు, అబ్దుల్ మజీద్, ఎస్.కె కాసిం, ఎస్డి షాజహాన్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఓం గణేష్ మండలి అన్నదానంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్**



పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో గల శ్రీ ఓం గణేష్ మండలివద్ద అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టీ. వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య హాజరయ్యారు. ముందుగా పూజా కార్యక్రమం నిర్వహించి అనంతరం నిజామాబాద్ జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ కలిసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ విధంగా ఈ కార్యక్రమానికి వచ్చిన భక్తులకు స్వయంగా భోజనం వడ్డించారు. ఈ అన్నదాన కార్య క్రమంలో పెద్ద మొత్తంలో స్నేహ సొసైటీ విధ్యార్థులు, పోలీస్ సిబ్బంది, సామన్య ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యమ్రంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ దినేష్, అదనపు డి.సి.పి ( అడ్మిన్ ) జి. బస్వా రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రాజశ్రీ, ఫిషరీస్ ఆంజనేయులు, నిజామాబాద్ టౌన్ ఏసిపి రాజా వెంకట్ రెడ్డి, ట్రాఫిక్ ఏసిపి మస్తాన్ అలీ, రిజర్వ్ ఇన్స్పెక్టర్స్ లు, ఆర్.ఎస్.ఐలు, ఏ.ఆర్ హెడ్ క్వార్టర్ సిబ్బంది, రేంజ్ కార్యాలయం సిబ్బంది, పోలీస్ కార్యాలయం సిబ్బంది, పోలీస్ గణేష్ మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు గణేష్ మండలి ఆధ్వర్యంలో పూజలు మహా ప్రసాద వితరణ మహొత్సవం

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**



బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండలం కిష్టాపూర్ గ్రామంలో మున్నూరు కాపు గణేష్ మండలి ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక పూజలతో పాటు మహా అన్నప్రసాద వితరణకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ ప్రతి ఏడు లాగే ఈసారి కూడా వినాయకుని ప్రతిష్టించి, అంగరంగ వైభవంగా ఉదయం, సాయంత్రం, ప్రత్యేక పూజలతో పాటు కుంకుమార్చన సాయంత్రం భజన, మంగళహారతులు, తదితర సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పుల్లె సునీల్, కొట్టే సునీల్, శ్రీనివాస్, మున్నూరు కాపు సభ్యులు, తదితరులున్నారు.

## రైతుల పంట నష్టాన్ని పరిశీలించిన వ్యవసాయ అధికారులు



**టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని**

మత్కేపల్లి గ్రామంలో గత 15 రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా కోత దశలో ఉన్న పెసర పంటకు రైతన్నలు భారీ నష్టాన్ని చవిచూశారు. ఈ పంట నష్టాన్ని ప్రత్యక్షంగా పరిశీలించిన చింతకాని మండల వ్యవసాయ అధికారులు గ్రామంలోని రైతులతో సమావేశమై పరిస్థితిని తెలుసుకున్నారు. రైతులు తమ సమస్యలను, పంట నష్టాన్ని అధికారులు సమక్షంలో వివరించారు. రైతులకు తగిన పరిహారం అందించేందుకు అధికారులు సంబంధిత ఉన్నతాధికారులకు నివేదిక పంపించనున్నట్లు హామీ ఇచ్చారు.

## వైఎస్సార్ 16వ వర్ధంతి ఘన నివాళులు

**టైమ్స్ ఆఫ్ వార్త-బాన్సువాడ**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా బాన్సువాడలో ఘనంగా నివాళులు అర్పించారు. ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి స్మరించారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ వైఎస్సార్ అందరివాడు. పేదల సంక్షేమమే ఆయన లక్ష్యం. రాజీవ్ ఆరోగ్యశ్రీ, అసరా పెన్షన్, 108 అంబులెన్స్, ఇందిరమ్మ ఇళ్లు వంటి అనేక పథకాల ద్వారా ఆయన ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచార ని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (02-09-2025)MAD_times of varha main (13-2).qxd 9/3/2025 6:55 AM Page 7

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



## శ్రీ కోట దుర్గమ్మ ఆలయ ప్రాంగణంలో అన్నప్రసాద వితరణ మహోత్సవ వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని కోటగల్లి ప్రాంతంలో కొలువుదీరిన శ్రీ కోట దుర్గమ్మ ఆలయ ప్రాంగణంలో మంగళవారం నాడు అమ్మవారి భక్తుడు కుంట్ల సుశీల-వెంకటేశం దంపతుల ఆర్థిక సౌజన్యంతో మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వితరణ మహోత్సవం ఏర్పాటు చేశారు. అంతకుముందు అమ్మవారి మూలవిరట్టుకు జలాభిషేకం, పంచామృతాభిషేకం చేపట్టి అందంగా ముస్తాబు చేశారు. దీప, దూప, నైవేద్యాలు, సమర్పించి హారతులు ఇచ్చారు. మహిళలచే సామూహిక కుంకుమార్చన, లలిత, విష్ణు సహస్రనామ పారాయణం చేపట్టారు. సాయంత్రం పల్లకి సేవ, భజన కార్యక్రమం చేపట్టి, భక్తులకు అల్పాహారం వితరణ చేశారు. అన్నప్రసాద వితరణ దాతకు ఆలయ కమిటీ తరఫున పూలమాల, జ్ఞాపిక, శాల్వాతో సన్మానించి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. విశ్వపాలిని జగన్మాత ఆశీస్సులు ఎల్లవేళలా వారిపై, వారి కుటుంబ సభ్యులపై ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ కోట దుర్గమ్మ ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు పత్తి శ్రీకాంత్, అధ్యక్షుడు ఉప్పరి లింగం తో పాటు కాలనీ మహిళలు, ఆలయ కమిటీ ప్రతినిధులు, అమ్మవారి భక్తులు, హిందూ బంధువులు, తదితరులు పాల్గొన్నారు.

## నవజీవన్ కాలనీలో శ్రీ లక్ష్మీ విజయ గణపతి లడ్డూ వేలం పాట..

### రెండు లక్షల ఒక వెయ్యి పదహారు రూపాయలు దక్కించుకున్న త్రిమూర్తులు..

### స్వామి వారి ఆశీస్సులుప్ర జలందరి పై ఉండాలి...

### జనరల్ సెక్రెటరీ ఆర్కే రాజు పటేల్




టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్లో గల నవజీవన్ కాలనీలో ప్రతిష్టించిన శ్రీశ్రీశ్రీ లక్ష్మీ విజయ గణపతి స్వామి మహా మహిమాన్వితమైన శక్తి కలిగిన వారని ప్రజల విశ్వాసం. దానికి తార్కాణాలు దృష్టాంతాలు ఎన్నో ఉన్నాయి. ఆ స్వామివారి దయవల్ల నవజీవన్ నగర్ లో అందరూ సుఖశాంతులతో వర్ధిల్లుతున్నారు. చాలా దూరం నుంచి భక్తులు అధిక సంఖ్యలో, ఈ లక్ష్మి గణపతిని దర్శించడానికి వస్తూ ఉంటారు. ఎంతోమంది తమ తమ కోరికలు నెరవేర్చుకొని స్వామివారికి మొక్కులు తీర్చుకుంటారు. ఈ మధ్యనే స్వామివారికి, వెండి కవచాన్ని కూడా భక్తుల సహాయ సహకారాలతో చేయించారు. ఇదంతా తమ, కోరికలు నెరవేరినందుకు, వాళ్ళు అందించినటువంటి కానుకలతో చేయించారు. ఇక్కడ జరిగినట్టు సంకష్టహర చతుర్థి వ్రతం ఇంకెక్కడా జరగదు అనడంలో అతిశయోక్తి లేదు. ఇంతటి మహిమాన్వితమైన దేవాలయంలో 19 సంవత్సరాలుగా జరుపుకుంటున్నటువంటి వినాయక చవితి ఉత్సవాలలో జీ త్రిమూర్తులు, రూ. 201116, రెండు లక్షల ఒక వెయ్యి 16 రూపాయల లడ్డూ ను కైవసం చేసుకున్నారు. ఇంతకుముందు లడ్డూ ను పొందిన వారు కూడా చాలా వరకు తమ వ్యాపారాల్లో ఇతర వ్యవహారాల్లో గాని, అభివృద్ధి పొందినటువంటి వారే. లక్ష్మీ విజయ గణపతిని దర్శించిన వారికి విజయాలతో పాటు అష్ట ఐశ్వర్యాలు తో సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, స్వామి వారి ఆశీస్సులు ఉంటాయని చాలామంది విశ్వాసం.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు వ్యవస్థాపకులు శ్రీ శ్రీ విద్వాన్ రాఘవేంద్ర శర్మ, ప్రెసిడెంట్ పి రామ్మోహన్, జనరల్ సెక్రెటరీ ఆర్కే రాజు పటేల్, కోశాధికారి దయానంద్, వైస్ ప్రెసిడెంట్ సురేష్ సింఘానియా, రవీందర్, ఆంజనేయులు కాలనీవాసులు పాల్గొన్నారు..

## 163 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులు అందజేత...

### టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్..



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని టీపీసీసీ ఉపాధ్యక్షులు జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జి కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని బాలనగర్ కూకట్ పల్లి మండలాల్లో సుమారు 163 మంది కి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు రూ. కోటి 63 లక్షల 18 వేల 908 రూపాయలు విలువగల చెక్కులను ఆయన మంగళవారం రోజున ఆయా మండల కార్యాలయాల్లో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ కార్యక్రమాలు అందుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వర్ని మండలంలో బారాసా నాయకుల ధర్నా



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గ సీనియర్ నాయకులు ఉమ్మడి రాష్ట్ర ఎంపీటీసీ ల ఫోరం మాజీ ఉపాధ్యక్షులు ఎలామంచిలి శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో మంగళవారం నాడువర్ని మండల కేంద్రంలో బారాస పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు కాళేశ్వరం ప్రాజెక్టు కమిషన్ నివేదిక సీబీఐ విచారణ చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి చేస్తున్న విధానాన్ని వ్యతిరేకిస్తూ మండల కేంద్రంలో బస్టాండ్ వద్ద ధర్నా చేపట్టడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం 420 హామీలు, 13 గ్యారెంటీలు అమలు చేయాలని కోరుతూ 14 సంవత్సరాలు కొట్లాడిన మహా నాయకుడు, 10 సంవత్సరాలు దేశంలో అద్భుతమైన పరిపాలన అందించిన మహా నాయకుడు కెసిఆర్ అలాంటి మహా నాయకుడు పైన సీబీఐ విచారణ కేసు వెనకకి తీసుకోకపోతే రాష్ట్రంలో ఉన్న ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేను, అడుగడుగునా అడ్డుకుంటామని మండల బారాస పార్టీ తరపున హెచ్చరిస్తున్నాం. రాబోయే రోజుల్లో వచ్చే స్థానిక సంస్థ ఎలక్షన్లో రాష్ట్ర ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లో ఉన్నాయని మండల బారాస పార్టీ తరపున హెచ్చరిస్తున్నాం. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు ఉమ్మడి రాష్ట్ర ఎంపీటీసీ లఫోరమ్ మాజీ ఉపాధ్యక్షు లు ఎలామంచిలి శ్రీనివాస్ రావు, వర్ని సొసైటీ డైరెక్టర్ గంగప్ప,మాజీ సర్పంచ్ గంగారాం, మాజీ ఎంపీటీసీ శ్రీహరి, గుజ్జ అశోక్,ఆనంద్ గౌడ్, ప్రవీన్ యాదవ్, నవీన్, కుంకుమ దత్తు, సత్తుల్య, నీల్ రెడ్డి,ఆసిఫ్, లక్ష్మణ్, రాము, రాజేష్. బారాస పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఘనంగా కొణిదల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు..

### శుభాకాంక్షలు తెలిపిన ప్రేమ్ కుమార్...



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం లోని బోయిన్పల్లి జనసేన నాయకుడు కాకుమాను లక్ష్మణ్ రావు, ఆధ్వర్యంలో జరిగిన జనసేన పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలకు జనసేన పార్టీ కూకట్ పల్లి ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాల్గొని జన సైనికుల సమక్షంలో కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహిళలకు పండ్లు, చీరలు పంచి పెట్టారు. ఈ కార్య క్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గంలోని జనసేన నాయకులు వేముల మహేష్, కలిగినీడి ప్రసాద్, పోలేబోయిన శ్రీనివాస్, బండ్రెడ్డి గోపి,విష్ణు సాయి, హరీష్, జహంగీర్,సందిరి శంకర్, శ్రీనివాస్,శివ, వీర మహిళలు రాధిక, జాహ్నవి తదితరులు పాల్గొన్నారు...

## సరస్వతి ఆలయంలో పల్లకి సేవ అన్నప్రసాద వితరణ మహోత్సవ వేడుకలు..



టైమ్స్ ఆఫ్ వార్త -బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని శ్రీ విద్యా జ్ఞాన సరస్వతి దేవి ఆలయ ప్రాంగణంలో మంగళవారం నాడు అమ్మవారి మూల నక్షత్రం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టి, ధూప, దీప, నైవేద్యాలు, సమర్పించి, హారతులు, ఇచ్చారు. మధ్యాహ్నం భక్తులకు అన్న ప్రసాద వితరణ మహోత్సవం చేపట్టారు. ఆలయ ధర్మకర్త పోచారం శంభు రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు కాశీ సంతోష్ శర్మ మంత్రో చరణాల నడుమ పూజా కార్యక్రమాలు జరిగాయి. పెద్ద సంఖ్యలో అమ్మవారి భక్తులు హాజరై తీర్థ, ప్రసాద, నైవేద్యాలు, స్వీకరించి సరస్వతి మాత కృపకు పాత్రులయ్యారు.

### పోచారం శ్రీనివాస్ రెడ్డికి అమ్మవారికి బండారి ప్రసాదం అందజేత.....

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు, మాజీ మంత్రి, మాజీ స్పీకర్, అసెంబ్లీ సీనియర్ ఎమ్మెల్యే, బాన్సువాడ శాసనసభ్యులు, పోచారం శ్రీనివాస్ రెడ్డి సంపూర్ణ ఆరోగ్యాన్ని పొంది త్వరగా కోలుకోవాలని అమ్మవారిని వేడుకుంటూ మూలా నక్షత్రం సందర్భంగా నిర్వహించిన పూజ బండారిని నిర్వాహకులు ఆయన స్వగృహానికి వెళ్లి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు విజయ్, సరస్వతి దీక్ష గురు స్వామి డాక్టర్ కొత్వాల్ తుకారం, తోపాటు ఆలయ కమిటీ ప్రతినిధులు, తదితరులు, పాల్గొన్నారు.



## వైయస్సార్ ఆదర్శప్రాయుడు...

### వై.ఎస్.ఆర్ ఆశయాలు అందరికి ఆదర్శం...

### కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ అధ్యక్షుడు శేరి సతీష్



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆదర్శప్రాయుడని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి కొనియాడారు. మంగళవారం వై ఎస్.ఆర్ వర్ధంతి సందర్భంగా కెపిహెచ్బి డివిజన్ పరిధిలోని టెంపుల్ బస్ స్టాప్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వై.ఎస్.ఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ తో ఎందరికో ప్రాణాలు పోసి, ఫీజు రియంబర్స్మెంట్ తో పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపి, రుణమాఫీ, ఉచిత విద్యుత్ తో అన్నదాతకు వెన్నుదన్నుగా నిలిచి, కాళేశ్వరం ప్రాజెక్టుకు తొలి అడుగులు వేసి, హ్యాండ్లూమ్స్, పార్క్, మూసి కాల్వల ఆధునీకరణ మొదలగు అభివృద్ధి సంక్షేమ పథకాలతో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రిగా ఎంతో సేవ చేసిన మహానేత వై.ఎస్.ఆర్ ఆశయాలు మనందరికీ ఆదర్శం అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల జశ్వంత్ రావు (జీజెఆర్) పాల్గొని వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులర్పించారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డివిజన్ అధ్యక్షుడు తమ్మినేని ప్రవీణ్ కుమార్, ఏఎంసీ వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, మేకల మైకెల్, ఏఎంసీ నెంబర్ ఫణీంద్ర కుమార్, కేకేపీ ఎక్స్ ఉపాధ్యక్షురాలు రేష్మ, దార్ల వనజ, యమ్మున, వాణి, సరోజ, యూత్ కాంగ్రెస్ ప్రణీత, కొమ్ము బాబురావు,జి ఎల్ ఎన్ రెడ్డి, తులసి రెడ్డి, ఉపేందర్ రెడ్డి, నాగిరెడ్డి, జయచంద్రరెడ్డి, రామానుజన్ రెడ్డి, మహేష్, రామకృష్ణారెడ్డి, శ్రీధర్ చారి, గిరి నాయుడు, బుడ్డో రాంబాబు, సుభాష్ నాయుడు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు వైఎస్ఆర్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని వైఎస్ఆర్ కి ఘనంగా నివాళులర్పించడం జరిగింది...

## త్వరలో ఉద్యోగులకు హెల్త్‌కార్డులు

(మొదటి పేజీ తరువాయి)..

రఘునందన్ రావు, కృష్ణభాస్కర్ అధికారుల కమిటీతో తెలంగాణ ఎంప్లాయిస్ టీచర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశం జరిగింది. సమావేశం అనంతరం మారం జగదీశ్వర్, ఏలూరి శ్రీనివాసరావులు మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఎప్పటినుంచో ఏ దురుచూస్తున్న నగదు రహిత చికిత్స కొరకు హెల్త్ కా ర్డులు మంజూరు చేస్తామని 8న ఈ విషయంలో సీఎస్ రామకృష్ణరావుతో ప్రత్యేక భేటీ ఉందని తెలిపారు. అధికారుల కమిటీ చర్చించి విధి విధానాలతో ఉత్తర్వులు జారీ చేస్తామని ఖచ్చితమైన హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం వారితో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించనున్నట్లు ప్రభుత్వం తెలిపిందని చెప్పారు. పెండింగ్ బిల్లులను నెలకు రూ. 700 నుంచి 750 కోట్లు ఇచ్చి వాటిని క్లియర్ చేస్తామని, నర్సింగ్ డైరెక్టరేట్‌ను కూడా త్వరలో ఏర్పాటు చేస్తామ ని ప్రభుత్వం స్పష్టం చేసినట్లు తెలిపారు.

## అకాల వర్షానికి దెబ్బతిన్న రోడ్లను పరిశీలించిన సబ్ కలెక్టర్ కిరణ్మయి..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



ఇటీవల కురిసిన అకాల భారీ వర్షానికి పంట నష్టం తో పాటు రోడ్లు సైతం కొట్టుకుపోయాయి. ఈ సందర్భంగా మంగళవారం నాడు బాన్సువాడ గ్రామీణ మండలం సంగోజిపేట్ ప్రాంతంలో అకాల వర్షానికి దెబ్బతిన్న రోడ్లను బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి పరిశీలించారు. విరిగిన రోడ్లతోపాటు పంటనష్టాన్ని సైతం పరిశీలించారు. పంట నష్టాన్ని, ఆస్తి నష్టాన్ని,ఇతరత్రా నష్టాలను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి తక్షణమే నివేదిక సమర్పించాలని ఆదేశించారు. నష్టాన్ని ప్రభుత్వానికి నివేదించి సహాయం అందించేలాచర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆమె వెంట బాన్సువాడ తహసిల్దార్ వరప్రసాద్ తోపాటు పిఆర్ఏఈ, ఎంపీడీవో, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు, తదితరులు, ఉన్నారు.



since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
03-09-2025


# వర్ధన్నపేటలో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

### ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేసిన అభిమానులు

### గణపతికి ప్రత్యేక పూజలు, అన్నప్రసాద వితరణ

**వర్ధన్నపేట,సెప్టెంబర్02,టైమ్స్ఆఫ్ వార్త:**
వర్ధన్నపేట పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అసోసియేషన్ మండల అధ్యక్షులు కొండేటి శ్రీకాంత్ ఆధ్వర్యంలో జనసేనా పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, ప్రముఖ సినిమా హీరో (పవర్ స్టార్) కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో అభిమానులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా మండల అధ్యక్షుడు కొండేటి శ్రీకాంత్ ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ అభిమానులతో కలిసి అంబేద్కర్ సెంటర్ లో కేక్ కట్ చేసి, ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్ల పంపిణీ చేసి, వారి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వర్ధన్నపేట నియోజకవర్గ సీనియర్ నాయకులు బర్ల శివ హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ... తమ అభిమాన హీరో పవన్ కళ్యాణ్ ఐసైశ్వర్యాలతో, ఆరోగ్యంగా ఉండాలని, భవిష్యత్తులో మరెన్నో మంచి సినిమాలు చేసి, ప్రజలకు సేవచేస్తూ రాజకీయంగా మరెన్నో ఉన్నత పదవులను పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ జలగం మహేష్, జట్టి కృష్ణంరాజు, రాజేష్, రంజిత్, రాజేష్, రాజు, సిద్ధు, ప్రవీణ్, వెంకటేష్, భూపాల్, చిన్న, విష్ణు, కిషోర్, సందీప్, సోమన్న తదితరులున్నారు.

### ఆటోనగర్ గణపతి ప్రాంగణంలో మహా



### అన్నప్రసాద వితరణ

తమ అభిమాన హీరో పవన్ కళ్యాణ్ ఆయురారోగ్యాలతో ఉండాలని వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఆటో నగర్ గణపతి ప్రాంగణంలో సాయంత్రం పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం వర్ధన్నపేట మండల అధ్యక్షుడు కొండేటి శ్రీకాంత్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులతో కలిసి మహా అన్నప్రసాద వితరణను నిర్వహించారు. అనంతరం కొండేటి శ్రీకాంత్ మాట్లాడుతూ... ప్రజాసేవే ధ్యేయంగా జనసేన పార్టీని ఆవిర్భవించి, ప్రజాసేవకు ఎన్నో కార్యక్రమాలు చేయడం జరిగింది. ఈ రోజు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం గా ప్రజలకు ఎన్నో సేవలు చేస్తున్నాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప్పుల హరీష్, మొగ్గుల రఘుమోహన్, ఐత సిద్దు మల్లేపాక అవినాష్, గుండె రాజు, బర్ల రాజు తదితరుల పాల్గొన్నారు.

### ఆటోనగర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిత్యం మహా అన్నదానం

వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఆటోనగర్ గణపతి ప్రాంగణంలో గత పది సంవత్సరాలుగా



గణపతి ఉత్సవాలను నిర్వహిస్తూ, నిత్యం మహా అన్నదాన ప్రసాద వితరణను కొనసాగిస్తూ పట్టణ ప్రజల మన్నలను పొందుతున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ... ఈ సంవత్సరం విగ్రహదాత సమ్మెట లలిత-శ్రీనివాస్ దంపతులు స్వామి వారిని అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తరగల శ్రీనివాసరావు, కానికుర్తి అశోక్, తుమ్మల బలరాం, గడ్డం చిన్న, మద్రిపుడగల శ్రీనాథ్, తరగల విష్ణు, కిషోర్, తంతనపెల్లి అరవింద్, సందీప్, ఆంజనేయులు, ప్రవీణ్, శ్రీకాంత్, చరణ్, సాయితేజ, శ్రీనాథ్, పృధ్వీ, సందీప్, సుభాని, సోమేశ్వర రావు, వంశీ, పవన్, భక్తులు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**వర్ధన్నపేట,సెప్టెంబర్ 02,టైమ్స్ఆఫ్ వార్త:**



ప్రజలు అందించే ఫిర్యాదు లపై అధికారులు తక్షణమే స్పందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ వర్ధన్నపేట పోలీస్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం వర్ధన్నపేటలోని కోణారెడ్డి చెరువును పరిశీలించి, అనంతరం పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు పోలీస్ అధికారులు పూలమొక్కలను అందజేసి స్వాగతం పలికి, సాయుధ పోలీసులు సీపీకి గౌరవ వందనం చేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ పోలీస్ సిబ్బంది నిర్వహించిన పరేడ్ తో పాటు కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్, సి.సి.టి.ఎన్.ఎస్. విభాగాల పనీతీరును సంబంధిత పోలీస్ సిబ్బందిని సిపి అడిగి తెలుసుకున్నారు. తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేయడంతో పాటు, పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అలాగే స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లు, అనుమానితులు, కేడీ, డిసిలు, మిస్సింగ్, ఆస్తి నేరాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించిన పోలీస్ కమిషనర్ సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... ప్రజలకు నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలంటే ప్రతి పోలీస్ ఉద్యోగి నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలి. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు ఆలకించాల్సిన బాధ్యత అందరిపై ఉందని సీపీ పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో వేస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్, వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య, సిఐ శ్రీనివాస్ రావు, ఎస్సైలు ఎన్.సాయిబాబు, మేరుగు రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

# హనుమాజీ పేట్ జిల్లాపరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ఆరోగ్య శిబిరం...

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**




బాన్సువాడ గ్రామీణ మండలం హనుమాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం నాడు విద్యార్థులకు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. హనుమాజిపేట్ పీహెచ్సీ వైద్యులు ఇమ్రాన్ విద్యార్థిని, విద్యార్థులను, పరీక్షించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులకు, ఆరోగ్య సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్. ఈ ఓ.రవి, హెల్త్ సూపర్వైజర్ పాపా, ఎం.ఎల్. హెచ్. పి.తిరుమలేష్, ఆరోగ్య కార్యకర్తలు హిమబిందు, సమాధానం, విట్టవ్వ,మంజులతోపాటు ఆశా కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు,తదితరులు, పాల్గొన్నారు.

# సంక్షేమ హాస్టల్లో చదివే విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దాల్సిన బాధ్యత అధికారులదే

### జిల్లా స్థానిక సంస్థల అభివృద్ధి కలెక్టర్ భాస్కర్ రావు

**టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి జిల్లా ప్రతినిధి**
యాదాద్రి జిల్లా పరిధిలో కలిగి ఉన్న సంక్షేమ హాస్టల్ లలో విద్యాభ్యాసం విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత మన అందరిపై ఉందని యాదాద్రి భువనగిరి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు పిలుపునిచ్చారు. మంగళవారం రోజు జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ ఏ భాస్కరరావు ఆధ్వర్యంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి జిల్లా, జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ అధికారి శ్యాంసుందర్ జిల్లా బీసీ సంక్షేమ అధికారి పి సాహితీ డిత్ డిఓ నాగిరెడ్డి, జిల్లా గెజిటెడ్ ఫుడ్ ఇన్స్పెక్టర్ పి.స్వాతి,తో కలిసి వివిధ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ కేజీబీవీ, టిజిఎంఎస్ సంక్షేమ హాస్టల్స్ యొక్క ప్రిన్సిపల్స్, హెచ్ డబ్ల్యు ఓలతో సమావేశం నిర్వహించారు..వివిధ సంక్షేమ హాస్టల్లో చదివే విద్యార్థిని, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత మనందరిపై ఉందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్



భాస్కరరావు కోరారు. హాస్టల్లో చదివే విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టి, వారి బాగోగులు చూసుకోవాలన్నారు. తల్లిదండ్రులు వాళ్ల పిల్లలను మనపై నమ్మకంతో పంపిస్తున్నందున వారిపై దృష్టి పెట్టాలని సంబంధిత అధికారులను కోరారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని పెట్టాలన్నారు. వారి చదువుపై ఉపాధ్యాయులు దృష్టి పెట్టి అర్థమయ్యేలా బోధనను అందించాలన్నారు. హాస్టల్స్ లో పరిశుభ్రమైన ఆహారాన్ని వడ్డించాలన్నారు. నాణ్యత కలిగిన వంట సరుకులు, కూరగాయలు వాడాలన్నారు. విద్యార్థుల ఆరోగ్య కట్ల కూడా శ్రద్ధ చూపాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ పి స్వాతి, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రిన్సిపల్స్ హాస్టల్ వార్డెన్స్ వసతి గృహాల్లో పాటించవలసినటువంటి పరిశుభ్రత నాణ్యమైన ముడి సరుకులతో తయారు చేయవలసినటువంటి ఆహార నియమాలను, వంట చేసేటప్పుడు పాటించవలసిన జాగ్రత్తలను వివరించి విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించవలసిందిగా తగు సూచనలను చేస్తూ ఈ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించడం జరిగింది. నిబంధనలను పాటించని వారిపై తగు చర్యలు ఉంటాయని అధికారులు హెచ్చరించారు.

# గణపతి పూజలో పాల్గొన్న బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంగళరావు



**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**
కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని 116 డివిజన్ అల్లాపూర్, 114 డివిజన్ కేపీహెచ్ బి కాలనీ లో పలు వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు పాల్గొని అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్ గొట్టిముక్కల వెంగళరావు..

# కెసిఆర్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం..

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు...

**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**



ఇటీవల బిఆర్ఎస్ పార్టీ పై కవిత చేసిన ఆరోపణలకు చర్యలు తీసుకుంటూ బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ కవితను బిఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు... క్రమశిక్షణ తప్పి ఎవరైనా పార్టీపై ఇటువంటి ఆరోపణలు చేస్తే కన్న కూతురని కూడా చూడకుండా చర్యలు తీసుకోవడం కేవలం అది కెసిఆర్ కే చెల్లుతుందని ..ఈ నిర్ణయం వల్ల పార్టీలో కార్యకర్తలకు ఇంకా బలం ఇచ్చినట్లు అయిందని అన్నారు.. కాంగ్రెస్ ఎన్ని కుట్రలు , కుతంత్రాలు పన్ని ఆనందం పొందాలన్నా అది అసాధ్యమని... తెలంగాణ ప్రజల జీవనాడి కాలేశ్వరం ప్రాజెక్టుపై ఎన్నో కుట్రలు , ఎన్నో ఇబ్బందులు పాలు చేద్దామని చూస్తున్న అంతిమంగా న్యాయమే గెలుస్తుందని అన్నారు... కాలేశ్వరం ప్రాజెక్టు వల్ల తెలంగాణ ప్రజలు జీవన గతి మారిందని ఎక్కడైనా సమస్య వస్తే దాన్ని పరిష్కరించవచ్చు కానీ.. దాన్నే బూచిగా చూపిస్తూ ప్రాజెక్ట్ అంతా నాశనం అయిపోయిందని ప్రచారం చేయడం ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు.. కాంగ్రెస్ నాటకాలిక ప్రజలు నమ్మరని ఎద్దేవా చేశారు... కెసిఆర్ కి 60 లక్షల మంది కార్యకర్తలు బిడ్డలు ఉన్నారని... బిఆర్ఎస్ పార్టీ రాబోయే అన్ని ఎన్నికల్లో విజయం సాధిస్తుందని తెలిపారు .

# కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట

### ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి




**టైమ్స్ ఆఫ్ వార్త - ఇబ్రహీంపట్నం**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద మహిళల అభ్యున్నతికి కట్టుబడి ఉందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన అనాజ్‌పూర్ గ్రామానికి చెందిన పోలోమోని సుగుణ దర్శన్ ముదిరాజ్‌కు ఇందిరా మహిళా శక్తి పథకం కింద మంజూరైన సంచార చాపల విక్రయ వాహనాన్ని ప్రారంభించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేస్తున్నారు. మహిళలు అన్ని రంగాలలో ముందుండాలి. పేద కుటుంబాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోంది అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ గౌడ్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి, నాయకులు ఏళ్ల నరేందర్ రెడ్డి, పాలెం శ్రీనివాస్ గౌడ్, మండలి నరసింహ, నార్లకొండ శ్రీశైలం యాదవ్, గుజ్జ రాంరెడ్డి, వరికుప్పల సుధాకర్, ఎర్కలి బాలకృష్ణ గౌడ్, పొన్నాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మిడిహట్టి వద్దే ప్రాణహిత-చేవెళ్ల

మొదటి పేజీ తరువాయి)..

భవిష్యత్‌లోనూ ఎవరూ రద్దు చేయలేని పథకాలను వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అమలు చేశారని రేవంత్ రెడ్డి అన్నారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలను రద్దు చేసే ధైర్యం ఎవరికీ లేదని, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి స్ఫూర్తిని ఈ ప్రభుత్వం కొనసాగిస్తోందని తెలిపారు. రసాయన ఎరువుల కొనుగోలు రూపంలో మన లక్షల కోట్ల సంపద విదేశాలకు వెళ్తోందని, మన సంపద విదేశాలకు వెళ్లొద్దు అంటే రసాయన ఎరువుల వాడకం తగ్గించాలని సూచించారు. సుభాష్ పాలేకర్ స్ఫూర్తిగా తీసుకుని రైతులు సేంద్రీయ ఎరువును అనుసరించాలని అన్నారు. ఫ్లోరైడ్ వల్ల జీవించలేని పరిస్థితులు ఉన్న నల్గొండ జిల్లాను మార్చాలని వైఎస్ఆర్ భావించారని, తాగు, సాగునీరు ఇచ్చే లక్ష్యంతో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులు చేపట్టారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. గత ప్రభుత్వం పదేళ్లపాటు ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులను పక్కకు పెట్టిందని, పదేళ్లు పనులు ఆగిపోవడంతో ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో ప్రమాదం జరిగిందని తెలిపారు. ఎన్ని ఆటంకాలు వచ్చినా ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ను పూర్తి చేస్తామని సీఎం ప్రకటించారు. దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆలోచనలను, కాంగ్రెస్ బావ జాలాన్ని రాష్ట్రంలోని ప్రజా ప్రభు త్వం అమలు చేస్తూ ముందుకు పోతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య పరిమితిని 10 లక్షల కు పెంచాం, అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే 21 వేల కోట్ల రైతు రుణమాఫీ చేశాం, తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతు భరోసా కింద అన్నదాతల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. వైయస్ వేసవిని లెక్క చేయకుండా తన సుదీర్ఘ పాదయాత్రలో తాడిత, పీడితులు, రైతుల సమస్యలను అవగాహన చేసుకున్నారు.

# కవిత దారేటు?

మొదటి పేజీ తరువాయి)..



అదేవిధంగా మరొక రాష్ట్ర అధికార పార్టీ నాయకత్వం కేసీఆర్ కుటుంబంలో విభజన సూచించి, బతుకమ్మను తమ పార్టీలో చేర్చుకునేందుకు అంతర్గతంగా ఆహ్వానం పంపినట్లు బిఆర్ఎస్ పార్టీ గ్రహించినట్లు విశ్వసనీయ సమాచారం. అంతేగాక పక్క రాష్ట్రం ముఖ్యమంత్రి కూడా తమ పార్టీలో చేర్చుకుని స్థానిక సంస్థల ఎన్నికల్లో బరిలో దిగాలన్న ఆలోచన లీకైనట్లు సమాచారం. ఈ పరిస్థితులలో ఆమె రాజకీయ భవిష్యత్తు మూడు రాజకీయ పార్టీలు విసిరిన వలలలో చిక్కుకున్న చాపల మారిందని సేఫలాజిస్టులు భావిస్తున్నారు. ఈ తరుణంలో కవిత ఇష్టమైన మార్గాన్ని తెగించి ఎంచుకుంది. సొంతంగా తన బతుకమ్మ జాగృతి వాటిని స్థాపించడమా? ప్రస్తుత సమయంలో బిజెపి లేదా కాంగ్రెస్ వంటి జాతీయ పార్టీలలో చేరడమా? జరగబోవు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఓట్లు చీల్చి బలహీన పరచడమా అనే అంశంపై ఆలోచిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ప్రస్తుత దశలో ఈ రెండు జాతీయ పార్టీలు కవితను టిఆర్ఎస్ పై రాజకీయ దాడి చేయటానికి ఒక బలమైన ఆయుధంగా భావించి తమ పార్టీలో చేర్చుకునేందుకు ప్రయత్నించవచ్చు కానీ స్వతంత్ర భావాలు కలిగిన కల్వకుంట్ల కవిత కు అధికారం, స్వయం ప్రతిపత్తి ఇవ్వకుండా కేవలం ప్రచారంలో చిహ్నంగా వాడుకునే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. అంతేగాక కవిత తమ జాతీయ స్థాయి బతుకమ్మ ఇమేజ్ ను కోల్పోయి ఒక పార్టీ హిందుత్వం నినాదం అనుగుణంగా ప్రచారం చేయటంలో ఆమె ఇబ్బందులకు గురికావచ్చునని, ఆమె సొంత శక్తిని నిర్మించుకోవడం కష్టతరమని, పలువురు భావిస్తున్నారు. ప్రస్తుతం దేశ రాజకీయాలలో ఎవరైనా గాని కొత్త పార్టీని పెట్టి రాణించడం కష్టతరం. ప్రస్తుతం నిబద్ధతలేని రాజకీయ పార్టీలలో ఏదో ఒక జాతీయ పార్టీలో చేరి భవిష్యత్తులో ఆ పార్టీ టోకెన్‌గా మారి భవిష్యత్తులో ఆకాశంలో ఎగురుతున్న పతంగిల మారే ప్రమాదం పొంచి ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అంతేగాక కల్వకుంట్ల కవిత ఆమె తీసుకునే రాజకీయ నిర్ణయాలపై ఆధారపడి ఉంటాయి. తను ఎంచుకునే మార్గంలో స్వతంత్ర అస్థిత్వా నికి, తెలంగాణ ప్రయోజనాలకు ఎంతవరకు నిలబట్టుకుంటుందని ఆశపై ఆధారపడి ఉంటుందని లేక జాతీయ పార్టీల వ్యూహాలలో ట్రాప్ కు గురై నాయకత్వం వహించే స్థానం లభించక తన భవిష్యత్తు కు సవాలుగా మారే అవకాశాలు నిండుగా ఉన్నాయి. ఈ క్రమంలో ప్రస్తుతం కల్వకుంట్ల కవిత తాత్కాలికంగా లేదా శాశ్వతంగా క్రియాశీల రాజకీయాల నుండి దూరంగా ఉండగలుగుతుందా వేచి చూడాల్సిందేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. బతుకమ్మ రాజకీయ వలలో చిక్కుకొని బలహీన పతంగిగా, దిష రహిత రాజకీయ నాయకురాలిగా మిగిలిపోనున్నదా వేచి చూడాల్సిందే??

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

TIMES OF VARTHA (02-09-2025)MAD_times of varha main (13-2).qxd 9/3/2025 6:55 AM Page 9




## తహసీల్దార్ కార్యాలయంలో

# ఫైళ్లు మాయమవుతున్నాయా?

- ముడుపులు ముట్టకపోతే కదలనని దరఖాస్తులు
- నెలలు గడిచినా జారీ కాని రేషన్ కార్డులు
- తలుపులు వేసుకున్న అధికారుల నిర్లక్ష్యం
- సోషల్ మీడియాలో వైరల్ చేసిన బాధితుడు



టైమ్స్ ఆఫ్ వార్త-నాగారం

తెలంగాణ ప్రభుత్వం ఉచిత రేషన్ కార్డుల పంపిణీని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టినా, సూర్యాపేట జిల్లా నాగారం తహసీ ల్దార్ కార్యాలయంలో అవినీతి, అలసత్వం ప్రజలను ఇబ్బం దులకు గురి చేస్తోంది. కొత్త రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసినా నెలల తరబడి జారీ కానందుకు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం నాగారం గ్రామానికి చెందిన ఒక దరఖాస్తుదారు తహసీల్దార్ కార్యాలయానికి 12.45 గంటలకు చేరుకున్నా తలుపులు మూసివేసి ఉండటం చూసి విస్మయపడ్డాడు. కొద్దిసేపు వేచి తలుపులు తీయమని కోరగా అధికారులు కలెక్టర్‌కి చెప్పుకోండి.. మాకేం భయం..! అంటూ దురుసుగా స్పందించారని బాధితుడు తెలిపాడు. ఏం చేయాలో అర్థం కాక బాధితుడు సోషల్ మీడియాలో వీడియో, ఫొటోలు వైరల్ చేశారు. ప్రజలు ముడుపులు ఇస్తేనే ఫైళ్లు కదులుతున్నాయి అంటూ ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా తహసీల్దార్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి, నిర్లక్ష్యంపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి అని దరఖాస్తుదారులు కోరుతున్నారు.

## వరద సాయం రూ.200 కోట్లు



ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలతో రాష్ట్రంలోని ప్రధాన రహదారులు, భవనాలు, చెరువులు, కుంటలు ధ్వంసమయ్యాయి. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వరదసాయం కింద పలు జిల్లాలకు రూ.200 కోట్లు నిధులను మంజూరు చేసింది. భారీ వర్షాలు, వరదలతో తీవ్ర నష్టం వాటిల్లిన 7 జిల్లాలకు గాను రూ.10 కోట్లు, సాధారణ నష్టం వాటిల్లిన 26 జిల్లాలకు రూ.5 కోట్ల చొప్పున నిధులను మంజూరు చేసింది. ఈ మేరకు సిఎస్ రామకృష్ణా రావు అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. సిఎం రేవంత్ రెడ్డి సోమవారం వీడియో కాన్ఫరెన్స్‌లో కామారెడ్డి, ఆదిలాబాద్, రాజన్న సిరిసిల్ల, కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాల కలెక్టర్లతో మాట్లాడి వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలను వేగవంతం చేయాలని, పరిహారాలను వెంటనే విడుదల చేయాలని వారికి సూచించారు. భవిష్యత్‌లో రాబోయే అకాల వర్షాలు, వరదలతో తరచూ సంభవించే ప్రమాదమున్న నేపథ్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు అప్రమత్తంగా ఉండాలని సిఎం స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

## మరణించిన నా తల్లిని దూషిస్తారా

### ఇది అందరు అమ్మలు, అక్కచెల్లెళ్లను, ఆడబిడ్డలను అవమానించడమే : ప్రధాని

### బీసీ గద్దెనెక్కడం కాంగ్రెస్ సహించదు

### ఆర్జేడీ హయాంలో బిహార్లో నేరాల వెల్లువ

### అందుకే మహిళలే దించేశారు: మోదీ



న్యూఢిల్లీ: ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ బిహార్లో చేపట్టిన 'ఓటర్ అధికార యాత్ర'లో కాంగ్రెస్, ఆర్జేడీ నేతలు తన తల్లిని, తనను దూషించడంపై ప్రధాని మోదీ ఆవేదన వ్యక్తంచేశారు. నూరేళ్లు బతికి మరణించిన తన తల్లికి రాజకీయాలు తెలియదని.. ఆమెపై అనుచిత వ్యాఖ్యలు చేయడం.. తన తల్లినే గాక దేశంలోని అందరు అమ్మలు, అక్కచెల్లెమ్మలు, ఆడబిడ్డలను అవమానించడమేనని స్పష్టంచేశారు. స్వయం సహాయక బృందాల(ఎసజీహెచ్ గ్రూపులు)కు ఆర్థిక సాయం చేయడానికి సీఎం నితీశ్‌కుమార్ సారథ్యంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటుచేసిన 'జీవికా నిధి సాఖ్ సహకారీ సంఘ్ లిమిటెడ్' సంస్థను మోదీ మంగళవారం ఢిల్లీ నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'అమ్మ ప్రతి ఒక్కరి ఆత్మగౌరవం. కొద్దిరోజుల కిందట దర్భంగాలో జరిగిన కాంగ్రెస-ఆర్జేడీ సభ వేదికపై నా తల్లిని దూషించారు. సంప్రదాయ విలువలకు పేరుగాంచిన బిహార్ నేలపై ఇలాంటి ఘటన జరుగుతుందని నేనెన్నడూ ఊహించలేదు. బిహార్లో ఇది చూసిన ప్రతి తల్లీ ఇందుకు ఎంతగానో బాధపడుతోందని నాకు తెలుసు. నా గుండెల్లో ఉన్నంత బాధే వారిలో కూడా ఉంది. భారత మాతనే అవమానించేవారికి.. నా తల్లి పట్ల అలాంటి అసభ్య పదాలు వాడడం పెద్ద లెక్కలోది కాదు. ఇలాంటివారిని శిక్షించాలి. నా తల్లికి రాజకీయాలతో సంబంధం లేదు. ఆమె తప్పేంటి..? ఎందుకు దూషించాలి? బిహార్ సీతామాత జన్మభూమి. కాంగ్రెస్, ఆర్జేడీలను నేను క్షమించినా.. బిహార్ తల్లులు క్షమించరు' అని మోదీ అన్నారు. తనకు జన్మనిచ్చిన తల్లి మాతృభూమికి సేవచేయాలని తనను కోరిందని.. అందుకే దేశంలో మహిళల సంక్షేమానికి తాను అవిశ్రాంతంగా కృషిచేస్తున్నానని తెలిపారు. ఆమె తన కోసం చీర కూడా కొనుక్కుని ఎరుగదని చెప్పారు. మహిళా వ్యతిరేక మనస్తత్వం ఉన్నవారు అధికారంలోకి వస్తే.. అమ్మలు, అక్కచెల్లెళ్లు, ఆడబిడ్డలు ఎక్కువ బాధలు పడాల్సి వస్తుందని హెచ్చరించారు. ఆర్జేడీ హయాంలో రాష్ట్రంలో నేరాలు, హత్యలు, దోపిడీలు, అత్యాచారాలు, వసూళ్లు నిత్యకృత్యమని గుర్తుచేశారు. హంతకులు, రేపిస్టులకు ఆర్జేడీ ప్రభుత్వం రక్షణ కల్పించిందన్నారు. నాడు మహిళలే ఎక్కువగా బా□ధలు పడ్డారని.. వారే ఆ ప్రభుత్వాన్ని దించేశారని చెప్పారు. వెనుకబడిన వర్గాలకు చెందినవారు అధికారంలోకి రావడాన్ని కాంగ్రెస్ ఎప్పుడూ సహించదని.. అందుకే తనను దూషిస్తోందని మోదీ ధ్వజమెత్తారు.

### తక్కువ వడ్డీతో రుణాలు..

స్వయం సహాయక బృందాలకు తక్కువ వడ్డీతో రుణాలు/ఆర్థిక సాయం అందించడం నితీశ్ సర్కారు ప్రారంభించిన 'జీవికా నిధి' లక్ష్యం. ఈ సంస్థ నిర్వహణకు రాష్ట్రప్రభుత్వం, కేంద్రం కూడా నిధులు అందిస్తాయి. మహిళా పారిశ్రామికవేత్తలు ఆర్థిక సాయం కోసం ప్రస్తుతం సూక్ష్మ ఆర్థిక సంస్థలపై ఆధారపడుతున్నారు. 18-24 శాతం వడ్డీ చెల్లించాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో మహిళలకు తక్కువ వడ్డీలతో సకాలంలో ఆర్థిక సాయం అందించే జీవికా నిధిని ఏర్పాటుచేశారు. ఈ వ్యవస్థ పూర్తిగా డిజిటల్ లావాదేవీలే నడుస్తాయి. దీని ద్వారా 'జీవికా దీదీల' బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా నిధులు బదిలీ అవుతాయి.

### కాంగ్రెస్ నేత ఖేడాకు రెండు ఓటరు ఐడీలు

కాంగ్రెస్ మీడియా విభాగం ఇన్‌చార్జి పవన్ ఖేడాకు వేర్వేరు నంబర్లతో రెండు ఓటరు ఫొటో గుర్తింపు కార్డులు ఉన్నాయని బీజేపీ ఆరోపించింది. బిహార్‌లో ఓట్ల చోరీ జరిగిందని రాహుల్ గాంధీ గగ్గోలు పెడుతున్నారని, కానీ అసలు 'ఓట్ల దొంగ' కాంగ్రెస్సేనని విమర్శించింది. ఖేడాకు రెండు ఓటరు ఐడీలు ఎలా వచ్చాయో ఎన్నికల సంఘం(ఈసీ) దర్యాప్తు చేయాలని డిమాండ్ చేసింది. ఈ నేపథ్యంలో ఢిల్లీ ఎన్నికల సంఘం ఖేడాకు నోటీసులు జారీ చేసింది. ఈ నెల 8వ తేదీ 11 గంటల్లోపు సమాధానం ఇవ్వాలని సూచించింది. బీజేపీ ఆరోపణలపై ఖేడా స్పందిస్తూ ఆ పార్టీ నాయకులు చెప్పిన తర్వాతే తనకు రెండో ఓటరు ఐడీ ఉన్నట్లు తెలిసిందన్నారు. దీన్ని బట్టి ఓటర్ల జాబితాలు ఎంత లోపభూయిష్టంగా ఉన్నాయో తేటతెల్లమవుతోందన్నారు. దీనికి ఈసీనే నిందించాలని, ఓటర్ల జాబితాలను సక్రమంగా నిర్వహించడంలో ఈసీ విఫలమైందని విమర్శించారు.

# బెండలపాడులో ఇండ్ల పండుగ

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పేదవారి సొంతింటి కల నెరవేరబోతు ందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. బెండలపాడు గ్రామంలో జరగబోయే ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాల ఏర్పాట్లను గృహనిర్మాణ శాఖ ఎండి వి.పి.గౌతమ్, జి ల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహి త్ రాజు, అశ్వరావుపేట శాసనసభ్యుడు జారే ఆదినారాయణ, భద్రాచలం శాసనసభ్యుడు తెల్లం వెంకట్రా వు, ఇల్లందు శాసనసభ్యుడు కోరం కనకయ్యతో కలిసి మంత్రి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మారుమూల గిరిజన ప్రాంతమైన బెండలపాడు గ్రామానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రావడం ఒక చారిత్రక ఘట్టమని అన్నారు. ఆ గ్రామ ప్రజలకు ఇది సంతోషకరమైన, గుర్తుండిపోయే రోజు అవుతుందని అన్నా రు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం కావడానికి జిల్లా యంత్రాంగంలోని అన్ని శాఖల అధికారులు సమన్వయం తో, బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. అధికారులు గృహప్రవేశ వేడుకలను పండుగ వాతావరణంలో, అంగరంగ వైభవంగా నిర్వహించాలని అన్నారు. సభా ప్రాంగణాన్ని పరిశీలించిన అనంతరం, గ్రామాన్ని అందం గా తీర్చిదిద్దడంలో ఎలాంటి లోటు లేకుండా పనులు పూర్తి చేయాలని ఆయన సూచించారు. తమ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి గృహనిర్మాణ శాఖను బలోపేతం చేస్తూ, పేదవారికి న్యాయం జరిగేలా పారదర్శక విధానంలో ఇళ్లను మంజూరు చేస్తున్నామని మంత్రి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. లబ్ధిదారుల ఎంపిక నుండి వారి ఖాతాల్లో నిధుల జమ వరకు మొత్తం ప్రక్రియలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ఎక్కడైనా అవకతవకలు జరిగినా వాటిని వెంటనే గుర్తించి, సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఇప్పటివరకు కొందరిని సస్పెండ్ చేయడం, కేసులను ఏసీబీకి అప్పగించడం కూడా జరిగిందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వానికి ఓటు వేసిన వారికే కాకుండా, రాజకీయాలు, కులం, మతం అనే తేడా లేకుండా ప్రతి పేదవానికి సొంతింటి కల నెరవేరేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ పథకం వల్ల జిల్లాలోనే సుమారు 21,500 కుటుంబాల లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. గృహప్రవేశాల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లబ్ధిదారులను ఉద్దేశించి ప్రత్యక్షంగా మాట్లాడి, వారి సంతోషంలో పాలుపంచుకుంటారని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వం గృహనిర్మాణ శాఖను నిర్వీర్యం చేసి, పేదవారి కలలను దెబ్బతీసిందని విమర్శించారు. కానీ తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గృహనిర్మాణ శాఖను తిరిగి బలోపేతం చేసి, లక్షలాది పేదల ఇండ్ల కలను నిజం చేసేందుకు కృషి చేస్తున్నామని మంత్రి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. ఈ మహత్తర గృహప్రవేశ కార్యక్రమానికి జిల్లా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇన్‌చార్జ్ మంత్రి వాకాటి శ్రీహరి, ఇతర సహచర మంత్రులు, శాసన సభ్యులు పాల్గొంటారని మంత్రి తెలిపారు. ఈ పరిశీలనలో మంత్రితో పాటు టీజీ ఐడిసి చైర్మన్ మువ్వ విజయ్ బాబు, ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి, కొత్తగూడెం ఆర్డీవో మధు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్డీఎస్ఏ నివేదిక ఆధారంగా

# విచారణ సీబీఐకి సర్కారు లేఖ

### ఉత్తరం అందింది : సీబీఐ హైదరాబాద్ శాఖ

హైదరాబాద్ : కాళేశ్వరంపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) నివేదిక ఆధారంగా సీబీఐ విచారణకు తెలంగాణ ప్రభుత్వం సిఫారసు చేసింది. ఈ మేరకు కేంద్ర హోంశాఖకు రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసింది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో లోపాలు ఉన్నట్టు గుర్తించిందనీ, ప్రణాళిక, డిజైన్, నాణ్యత, నిర్మాణంలో లోపాలు ఉన్నాయని ప్రభుత్వం పేర్కొంది. అందుకే ఈ అంశంపై సీబీఐతో విచారణ జరిపించాలని కోరింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిటీ కూడా విచారణ జరిపి లోపాలను గుర్తించిందని తెలిపింది. ఎన్డీఎస్ఏ నివేదిక అసెంబ్లీలో చర్చించామనీ లేఖలో ప్రభుత్వం పేర్కొంది. మరోవైపు రాష్ట్రానికి సీబీఐ రాకుండా గతంలో ఉన్న ఆదేశాలను సడలిస్తూ జీవో నెంబరు 104ను విడుదల చేస్తూ హోంశాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ రవిగుప్తా ఆదేశాలు ఇచ్చారు. పాత జీవో 51లో మార్పులు చేస్తూ తాజాగా ఉత్తర్వులు జారీచేశారు. సీబీఐ విచారణకు అన్నివిధాలుగా సహకరిస్తామని ప్రభుత్వం పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వం రాసిన లేఖ తమకు అందిందంటూ సీబీఐ హైదరాబాద్ శాఖ సీఐ రశీదు సర్కారుకు ఇచ్చారు.




**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999